E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక

విలేకర్లు కావలెను
ప్రజా గొంతుక
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.
సంప్రదించండి 9948686969

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 119 (కాంప్లిమెంటరీ కాపీ) 28-2 - 2024 పేజీలు : 12

Digital Edition




## రేవంత్? హై స్పీడ్?! అందుకోని యంత్రాంగం

పాలనా యంత్రాంగం పరుగులు
ఆరు గ్యారెంటీల అమలు అతిపెద్ద టాస్క్?
రాష్ట్రంలో విప్లవాత్మకంగా మారిన కొత్త పథకాలు
అధికారం చేపట్టగానే రెండు గ్యారెంటీలపై సంతకం
ప్రజలకు చేరువలో ప్రజాప్రతినిధులు
అందుబాటులోకి 'ప్రజాపాలన' ప్రోగ్రామ్?
అవినీతి, అక్రమాలపై ఉక్కుపాదం
భూ ఆక్రమణలు, చెరువుల కబ్జాలపై ఫోకస్?
ఓ ఎమ్మెల్యే చెరనుంచి చిన్నదామెర చెరువుకు విముక్తి
ఆక్టోపస్? మాదిరిగా స్టేట్? నార్కోటిక్ కంట్రోల్? బ్యూరో
కేంద్ర, రాష్ట్రాల మధ్య పెరిగిన మంచి రిలేషన్స్?
అన్ని విధాలుగా సమన్వయంతో దూసుకెళ్తున్న రేవంత్?

2023 డిసెంబర్ 7 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం విప్లవాత్మక ఆరు గ్యారెంటీల అమలు ఫైల్?పై తొలి సంతకం చేయడమే కాకుండా.. రెండో రోజే ఆర్టీసీ బస్సుల్లో తెలంగాణ ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం, నిరుపేదలకు రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం కల్పించే పథకాలు ప్రారంభించి తన దూకుడును ప్రదర్శించారు. వివరాలు 2లో



## పవర్ సెంటర్ సౌతిండియా! మోదీ దక్షిణయానం!

ఇటు అభివృద్ధి.. అటు సంక్షేమ మంత్రం
కేరళ అంతరిక్ష కేంద్రంలో రూ.1800 కోట్ల ప్రాజెక్టుల ఆవిష్కరణ
తమిళనాడులో అభివృద్ధి కబురు
తొలి గ్రీన్ హైడ్రోజన్ హబ్ పోర్టుకు శంకుస్థాపన
పలు రైలు ప్రాజెక్టులు జాతికి అంకితం
మహారాష్ట్రలో సంక్షేమం ముచ్చట.. మహా రైతులతో ప్రధాని భేటీ
రూ.4,900 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఢిల్లీ (ప్రతినిధి) : రామబాణం వేగంతో ఉత్తర భారతంలో తిరుగులేనిశక్తిగా ఆవిర్భవించిన బీజేపీ.. ఇక దక్షిణాదిన కమల తోరణాలను విస్తరిస్తోంది. అభివృద్ధిలో, సంక్షేమ ఫలాల్లో దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతోందని తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్ర ప్రభుత్వాలు ఆగ్రహావేశాలను వెళ్లగక్కుతుంటే ఆంధ్రప్రదేశ్ అన్ని పార్టీలూ ప్రత్యక్ష, పరోక్ష సహకారంలో ఉన్నాయి. వివరాలు 2లో



## పేదలకు ఎక్కువ ఉపయోగం కలిగేలా ఆరు గ్యారంటీలు : భట్టి విక్రమార్క

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ రూ.500 లకే గ్యాస్ సిలిండర్ స్కీము మహిళలకు చాలా ఊరట ఇస్తుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని 40 లక్షల కుటుంబాలకు గ్యాస్ సిలిండర్ పథకంలో లబ్ధి జరుగుతుందని అభిప్రాయపడ్డారు. లోపాలు గుర్తించి ఈ పథకంలో మార్పులు చేసుకుంటూ వెళ్తామని చెప్పారు. వివరాలు 2లో

## బీసీ జాబితాపై సుప్రీంకోర్టులో విచారణ



ఢిల్లీ: తెలంగాణలో బీసీ జాబితా నుంచి 26 కులాల తొలగింపుపై సుప్రీంకోర్టుమంగళవారం నాడు విచారణ చేపట్టింది. బీసీ జాబితా నుంచి 26 కులాల తొలగింపుపై సుప్రీంలో పిటీషన్ దాఖలైంది. ఈ పిటీషన్‌ను న్యాయమూర్తులు సుధాంశు, బాలచంద్ర ప్రసన్నల ధర్మాసనం విచారణ చేపట్టింది. కులగణన చేపడుతున్నామని సుప్రీంకోర్టులో అఫిడవిట్‌ను రేవంత్ సర్కార్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. కులగణన తర్వాత బీసీ జాబితాపై నిర్ణయం తీసుకుంటామని అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది. కులగణన తర్వాత నివేదిక సమర్పిస్తామని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. తదుపరి విచారణను ఏప్రిల్ 3వ తేదీకి సుప్రీంకోర్టు వాయిదా వేసింది.




## నాటికి భారత్ మూడో ఆర్థికశక్తిగా ఎదుగుతుంది:రక్షణశాఖ మంత్రి రాజనాథ్ సింగ్

విశాఖపట్నం, ఫిబ్రవరి27 :

2027 నాటికి ప్రపంచ దేశాల్లోనే భారత్ మూడో ఆర్థిక శక్తిగా ఎదుగుతుందని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజనాథ్ సింగ్ అన్నారు. విశాఖలోని భారత్ రైజింగ్ ఎలైట్ పేరిట మేధావుల సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ%ొా%. భాష, ప్రాంతీయ వాదం పేరుతో దేశ సమగ్రతకు నష్టం కలిగించే చర్యలు అడ్డుకోవాలని, సౌత్, నార్త్ ఇండియా పేరుతో విభజన కోసం రాజకీయ కుట్రలు జరుగుతున్నాయన్నారు. బీజేపీ ఉత్తరాది పార్టీ కనుక దక్షిణాదిలో పనేంటని అడుగుతున్నారని, హిందీ మాట్లాడని రాష్ట్రాల్లోనూ తాము అధికారంలో ఉన్నామన్నారు. ఏపీలో బీజేపీకి గతం కంటే ఓటు బ్యాంక్ పెరిగిందని, బీజేపీ ఏదో ఒక రోజు అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కుటుంబ పాలన, అవినీతి అనే అంశాలు కాంగ్రెస్ పార్టీకి అమ్మలాంటివి అని రాజ్‌నాథ్ సింగ్ ఆరోపించారు.



## ఆరేళ్లు నిండితేనే ఒకటో తరగతిలో అడ్మిషన్: కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు

నిబంధనలు రూపొందించాలంటూ
రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు లేఖలు
ఒకటో తరగతిలో చేరే పిల్లలకు ఆరేళ్లు తప్పనిసరి అన్న కేంద్రం
నూతన విద్యా విధానం ప్రకారం నిర్ణయం తీసుకున్నామన్న కేంద్రం

చిన్నారులకు ఆరేళ్లు నిండితేనే ఒకటో తరగతిలో అడ్మిషన్లు వచ్చేలా కేంద్ర ప్రభుత్వ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు నిబంధనలు రూపొందించాలంటూ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఆదేశాలను జారీ చేస్తూ లేఖలు రాసింది. రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ 2009, నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 కింద ఒకటో తరగతిలో చేరే పిల్లలకు ఆరేళ్ల వయసు తప్పనిసరి అని పేర్కొంది. నూతన విద్యా విధానం, విద్యా హక్కు చట్టంలో ఉన్న ప్రొవిజన్స్ ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్టు కేంద్ర విద్యాశాఖ తెలిపింది. వివరాలు 2లో

## పేపర్ లీక్‌ల పునరావృతం... చరిత్ర క్షమించదన్న రాహుల్

వివరాలు 2లో



న్యూఢిల్లీ: పేపర్ లీక్‌లు పునరావృతం అవుతుండటంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మోదీ సర్కార్‌పై మంగళవారంనాడు నిప్పులు చెరిగారు. దేశ భవిష్యత్తుకు శత్రువుగా మారుతోందంటూ కేంద్రంపై విమర్శలు చేశారు

# రేవంత్? హై స్పీడ్?! అందుకోని యంత్రాంగం

పాలనా యంత్రాంగం పరుగులు
ఆరు గ్యారెంటీల అమలు అతిపెద్ద టాస్క్?
రాష్ట్రంలో విప్లవాత్మకంగా మారిన కొత్త పథకాలు
అధికారం చేపట్టగానే రెండు గ్యారెంటీలపై సంతకం
ప్రజలకు చేరువలో ప్రజాప్రతినిధులు
అందుబాటులోకి 'ప్రజాపాలన' ప్రోగ్రామ్?
అవినీతి, అక్రమాలపై ఉక్కుపాదం
భూ ఆక్రమణలు, చెరువుల కబ్జాలపై ఫోకస్?
ఓ ఎమ్మెల్యే చెరనుంచి చిన్నదామెర చెరువుకు విముక్తి
ఆక్టోపస్? మాదిరిగా స్టేట్? నార్కోటిక్ కంట్రోల్? బ్యూరో
కేంద్ర, రాష్ట్రాల మధ్య పెరిగిన మంచి రిలేషన్స్?
అన్ని విధాలుగా సమన్వయంతో దూసుకెళ్తున్న రేవంత్?

2023 డిసెంబర్ 7 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం విప్లవాత్మక ఆరు గ్యారెంటీల అమలు ఫైల్?పై తొలి సంతకం చేయడమే కాకుండా.. రెండో రోజే ఆర్టీసీ బస్సుల్లో తెలంగాణ ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం, నిరుపేదలకు రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం కల్పించే పథకాలు ప్రారంభించి తన దూకుడును ప్రదర్శించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రతీ ఒక్కరూ ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో 'ప్రజా పాలన' అనే సరికొత్త కార్యక్రమాన్ని డిసెంబర్ 28వ తేదీ నుంచి జనవరి 6 వరకు రాష్ట్రంలోని 12769 గ్రామ పంచాయితీలు, 3626 మున్సిపల్ వార్డుల్లో నిర్వహించి ఆరు గ్యారెంటీలలో ఐదింటికి సంబంధించి అర్హుల నుండి దరకాస్తులను స్వీకరించారు. ఇదే సమయంలో తమది గడీల పాలన కాదని, ప్రజాపాలన అని పేర్కొంటూ, హైదరాబాద్?లోని ప్రగతి భవన్ ను 'మహాత్మా బాపు పూలే ప్రజా భవన్'గా మార్చడమే కాకుండా.. ప్రతి మంగళ, శుక్ర వారాల్లో ప్రజావాణి కార్యక్రమాన్నిచేపట్టారు.

**ప్రజావాణి పునరుద్ధరణ..**

కొన్నేళ్లుగా జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో ఆగిపోయిన ప్రజావాణి కార్యక్రమాన్ని పునరుద్ధరించి ప్రజా సమస్యల పరిష్కారానికై విజ్ఞాపనల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పునరుద్ధరించిన ప్రజావాణి కార్యక్రమంలో దాదాపు 60 శాతం భూ సంబంధిత ఫిర్యాదులు ఉండడం గమనార్హం. దీనికి లోపభూయిష్టంగా ఉన్న ధరణి పోర్టల్ విధానాన్ని సమూలంగా మార్చాలనే సంకల్పంతో భూ సంబంధిత అంశాలు, ధరణిలో చేపట్టాల్సిన మార్పులపై తగు సలహాలు, సూచనలు అందించేందుకు ఈ అంశంలో నిపుణులైన ప్రజా ప్రతిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు.

**అవినీతి, అక్రమాలపై ఉక్కుపాదం**

ఇప్పటికీ ఈ కమిటీ, వివిధ వర్గాలతో పలు మార్లు సమావేశమైంది. అవుతున్నది. త్వరలోనే భూసంబంధిత సమస్యలకు ఈ కమిటీ పలు సూచనలను అందించనుంది. అదేసమయంలో అవినీతి అధికారులను సహించేది లేదనే బలమైన సందేశం వెళ్లేలా అవినీతి నిరోధక శాఖను యాక్టివ్ చేయడం జరిగింది. అంతేకాకుండా ఎమ్మెల్యే స్థాయి లీడర్లు అయినా చెరువులు, భూములను ఆక్రమించడం, కబ్జా చేయడం వంటి అంశాలను సీరియస్?గా తీసుకున్నారు. మల్కాజిగిరి జిల్లా దుండిగల్? మండలంలోని చిన్న దామెర చెరువును ఏకంగా ఓ ఎమ్మెల్యే ఆక్రమించి.. శాశ్వత నిర్మాణాలు చేపట్టారు. దీనిపై 'ఆంధ్రప్రభ' దినపత్రికలో వచ్చిన కథనాలకు ప్రభుత్వం స్పందించింది. వెంటనే సీరియస్? యాక్షన్? తీసుకుంది. జిల్లా కలెక్టర్?తో పాటు యావత్? యంత్రాంగం తరలివచ్చి ఆక్రమణల లెక్క తేల్చింది. అంతేకాకుండా వారం రోజులుగా అక్కడ కూల్చివేతలు చేపట్టి.. చెరువుకు సరికొత్త బౌండరీలను ఏర్పాటు చేసింది. ఇది అటు కబ్జాదారుల్లో భయం కలిగించగా.. ప్రజల్లో సానుకూల అంశంగా మారింది. దీంతో పాటు అస్తవ్యస్తంగా ఉన్న, వివిధ శాఖలపై శ్వేతపత్రాలను విడుదల చేసి వాస్తవ పరిస్థితులను సీఎం రేవంత్?రెడ్డి ప్రజలముందుంచారు. వివిధ అంశాలపై కేబినెట్ సబ్ కమిటీలను ఏర్పాటు చేయడమే కాకుండా.. ఈ కమిటీలు ఆయా రంగాల ప్రముఖులతో సమావేశమై వారి సలహాలు, సూచనలను స్వీకరిస్తున్నాయి. వీటితోపాటు, రాష్ట్ర ఆర్థిక వాస్తవ పరిస్థిని ప్రతిబింబిస్తూ, రాష్ట్ర బడ్జెట్?ను ప్రభుత్వం నూతన విధానంలోప్రవేశ పెట్టింది.

**మళ్లీ ప్రాణం పోసుకున్న డీఆర్?సీలు..**

గతంలో అన్ని జిల్లాల్లో జిల్లా రివ్యూ కమిటీలు (%ణ=జ%) ఉండేవి. వీటిని ఏడేళ్లుగా పునరుద్ధరించలేదు. దీంతో జిల్లాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షించే వేదికే లేకుండా పోయింది. కొత్త సర్కార్ రాగానే ఈ డీఆర్సీలను పునరుద్ధరించి, వాటి చైర్మన్?లుగా పక్క జిల్లాలకు చెందిన మంత్రులను నియమించారు. ఇక, రాష్ట్రంలోని యువతను నిర్వీర్యం చేస్తున్న డ్రగ్స్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయించింది.

**ఆక్టోపస్? మాదిరిగా స్టేట్? నార్కోటిక్? కంట్రోల్? బ్యూరో**

రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే అత్యున్నత ప్రమాణాలతో ఉన్న ఆక్టోపస్, గ్రే-హౌండ్స్ మాదిరిగా తెలంగాణ స్టేట్ నార్కోటిక్ కంట్రోల్ బ్యూరోను తీర్చిదిద్దడానికి చర్యలు చేపట్టారు. దీనికి అధిపతిగా అడిషనల్ డీజీ స్థాయి ఉన్నతాధికారిని నియమించారు. వివిధ పరిపాలనా సంబంధిత కారణాలపై ఆగిపోయిన దాదాపు 25వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేస్తూ విప్లవాత్మక చర్యలను చేపట్టారు. నిరుద్యోగులకు స్వయంగా ముఖ్యమంత్రి నియామక పత్రాలను అందచేశారు. అదనపు పోస్టులతో గ్రూప్ వన్ నోటిఫికేషన్?ను ప్రకటించడంతోపాటు ఉద్యోగ వయోపరిమితిని మరో రెండేళ్లు పెంచారు. ఇదే సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సమావేశాల్లో పాల్గొని రూ. 40,232 కోట్ల విలువైన పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకువచ్చారు.

**కేంద్ర, రాష్ట్రాల మధ్య పెరిగిన రిలేషన్స్?..**

కేంద్ర రాష్ట్రాల మధ్య సంబంధాలు సక్రమంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమని బలంగా నమ్మిన సీఎం రేవంత్?రెడ్డి.. అనేక సార్లు ఢిల్లీ వెళ్లి ప్రధాని, ఇతర కేంద్ర మంత్రులతో పలు దఫాలు సమావేశమయ్యారు. రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ ప్రాజెక్టులు, నిధుల విడుదల కోసం చేసిన ప్రయత్నాలు సత్ఫాలితాలనిచ్చాయి. హైదరాబాద్?లో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి సైనిక ప్రాంతంలోని భూముల కేటాయింపు, రాష్ట్రానికి ఆర్థిక శక్తిగా మారనున్న రీజినల్ రింగ్ రోడ్?ను కేంద్ర ప్రభుత్వమే చేపట్టడం తదితర చారిత్రాత్మక నిర్ణయాలను సాధించారు.

## పేదలకు ఎక్కువ ఉపయోగం కలిగేలా ఆరు గ్యారంటీలు : భట్టి విక్రమార్క



ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ రూ.500 లకే గ్యాస్ సిలిండర్ స్కీము మహిళలకు చాలా ఊరట ఇస్తుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని 40 లక్షల కుటుంబాలకు గ్యాస్ సిలిండర్ పథకంలో లబ్ధి జరుగుతుందని అభిప్రాయపడ్డారు. లోపాలు గుర్తించి ఈ పథకంలో మార్పులు చేసుకుంటూ వెళ్తామని చెప్పారు. త్వరలో నేరుగా లబ్ధిదారులు రూ.500 లకే గ్యాస్ సిలిండర్ పొందేలా ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వైపు దేశం మొత్తం చూస్తోందన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా తయారైందని అసహనం వ్యక్తం చేశారు. ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ తాము ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తున్నామన్నారు. ఇచ్చిన అన్ని గ్యారంటీలను అమలు చేసి తీరుతామని.. అందుకోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. మన దేశంలో కొన్నేళ్లుగా గ్యాస్ సిలిండర్ ధరలు భారీగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పెరిగిన ధరల నుంచి సామాన్యులకు, మహిళలకు ఊరట ఇచ్చేందుకు గృహజ్యోతి పథకాన్ని ప్రకటించినట్లు తెలిపారు

## పేపర్ లీక్‌ల పునరావృతం... చరిత్ర క్షమించదన్న రాహుల్

న్యూఢిల్లీ: పేపర్ లీక్‌లు పునరావృతం అవుతుండటంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మోదీ సర్కార్‌పై మంగళవారంనాడు నిప్పులు చెరిగారు. దేశ భవిష్యత్తుకు శత్రువుగా మారుతోందంటూ కేంద్రంపై విమర్శలు చేశారు. ఉద్యోగాలు సృష్టించే సంస్థలను తమ మిత్రులకు అమ్ముకుంటున్నారని సోషల్ మీడియా ప్లాట్‌ఫాం 'ఎక్స్'లో ఆరోపించారు.

**ఛానల్ ఫాలో అవ్వండి**

'దేశ భవిష్యత్తుకు మోదీ ప్రభుత్వం శత్రువుగా మారుతోంది. ఒకచోట విద్యార్థులు రిక్రూట్‌మెంట్‌పై ఆతృతతో ఉన్నారు. మరోచోట పేపర్ లీక్‌లతో నిస్పృహకు గురవుతున్నారు. ఇంకోచోట విద్యార్థులు అపాయింట్‌మెట్ల కోసం కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. మరో చోట గొంతెత్తినందుకు లాఠీ దెబ్బలు చవిచూస్తున్నారు" అని రాహుల్ ట్వీట్ చేశారు. బీజేపీ ప్రభుత్వం కనీసం ఒక్క పరీక్ష కూడా సజావుగా నిర్వహించడంలో విఫలమైందని, ఆర్‌ఓ-ఏఆర్‌ఓ నుంచి పోలీస్ రిక్రూట్ మెంట్ వరకూ, రైల్వేల నుంచి ఆర్మీ వరకూ యువతపై ఆగ్రహం వెళ్లగక్కుతోందన్నారు. ఉద్యోగాలు సృష్టించే సంస్థలను తమ మిత్రులకు అమ్ముకోవడం, యువకులను కాంట్రాక్టు కార్మికులు మార్చడం మోదీ విధానంగా మారిందని, వంచనకు పాల్పడటమే మోదీ విధానమని రాహుల్ తప్పుపట్టారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కలలకు మోదీ ప్రభుత్వం ఒక గ్రహణంలా మారిందని, ఈ నేరానికి చరిత్ర ఎప్పటికీ మోదీని క్షమించదని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

**పేపర్ లీక్‌తో యూపీ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ పరీక్ష రద్దు**

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఫిబ్రవరి 17, 18 తేదీల్లో నిర్వహించిన పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ ఎగ్జామినేషన్‌ను 24వ తేదీన రద్దు చేసింది. పేపర్ లీక్ కారణంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఉత్తరప్రదేశ్ పోలీస్ రిక్రూట్‌మెంట్ అండ్ ప్రమోషన్ బోర్డు ఈ పరీక్షలను నిర్వహించింది. దీనికి ముందు కూడా రాజస్థాన్‌లో టీచర్ రిక్రూట్‌మెంట్ ఎగ్జామ్, హర్యానాలో గ్రూప్-డి పోస్టులకు కామన్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సీఈటీ), గుజరాత్‌లో జూనియర్ క్లర్క్ రిక్రూట్‌మెంట్ ఎగ్జామ్, బీహార్‌లో కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ ఎగ్జామ్‌లు పేపర్ లీక్‌ల కారణంగా రద్దయ్యారు.

# పవర్ సెంటర్ సౌతిండియా! మోదీ దక్షిణయానం!

ఇటు అభివృద్ధి.. అటు సంక్షేమ మంత్రం
కేరళ అంతరిక్ష కేంద్రంలో రూ.1800 కోట్ల ప్రాజెక్టుల ఆవిష్కరణ
తమిళనాడులో అభివృద్ధి కబురు
తొలి గ్రీన్ హైడ్రోజన్ హబ్ పోర్టుకు శంకుస్థాపన
పలు రైలు ప్రాజెక్టులు జాతికి అంకితం
మహారాష్టలో సంక్షేమం ముచ్చట.. మహా రైతులతో ప్రధాని భేటీ
రూ.4,900 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఢిల్లీ (ప్రతినిధి) : రామబాణం వేగంతో ఉత్తర భారతంలో తిరుగులేనిశక్తిగా ఆవర్భవించిన బీజేపీ.. ఇక దక్షిణాదిన కమల తోరణాలను విస్తరిస్తోంది. అభివృద్ధిలో, సంక్షేమ ఫలాల్లో దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతోందని తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్ర ప్రభుత్వాలు ఆగ్రహావేశాలను వెళ్లగక్కుతుంటే%ిొ% ఆంధ్రప్రదేశ్ అన్ని పార్టీలూ ప్రత్యక్ష, పరోక్ష సహకారంలో ఉన్నాయి. ఈ స్థితిలో తమ లక్ష్యం 370 సాధించాలంటే దక్షిణాదిలో ఎంపీ స్థానాలు పెరగాల్సిందే. కర్నాటకలో ప్రభుత్వం చేజారినా.. లోక్‌సభ ఎన్నికల వరకు బలం తిరిగి పెంచుకోవాలి. కానీ, మిగిలిన రాష్ట్రాల్లోనే బీజేపీ బలం అంతంత మాత్రంగానే ఉంది. ఇలా దక్షిణాదిన బలం పెంచుకునేందుకు ప్రధాని మోదీ తన వ్యూహానికి పదును పెట్టారు. యువత, మహిళ, రైతులే లక్ష్యంగా వరాలు కుమ్మరించే క్రతువును ప్రారంభించారు. మంగళవారం నుంచి రెండు రోజులపాటు దక్షిణాది రాష్ట్రాల్లో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఇందులో కేరళ, తమిళనాడు ఉండగా.. మహారాష్ట్రలోనూ మోదీ పర్యటన సాగుతుంది. ఈ పర్యటనలో కీలక ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు.

**కేరళలో అభివృద్ధి మంత్రం**

కేరళలోని తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్లో సాగనుంది. పీఎస్ఎల్వీ ఇంటిగ్రేషన్ ఫెసిలిటీ, సెమీ క్రయోజెనిక్స్ ఇంటిగ్రేటెడ్ ఇంజిన్, స్టేజ్ టెస్ట్ ఫెసిలిటీతో సహా మొత్తం రూ.1,800 కోట్ల ప్రాజెక్టులను ప్రధాని మోదీ ఆవిష్కరించనున్నారు.మానవ అంతరిక్ష యాత్ర గగన్‌యాన్ మిషన్ పురోగతిని ప్రధాని మోదీ సమీక్షించనున్నారు. అంతరిక్ష పరిశోధనలో పురోగతి సాధించిన వ్యోమగాములకు ఆయన 'ఆస్ట్రోనాట్ వింగ్స్' ప్రదానం చేస్తారు.

**తమిళనాడులోనూ..**

తమిళనాడులో ఆటోమోటివ్ పరిశ్రమలో మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ కి మద్దతు ఇచ్చే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో మోదీ పాల్గొంటారు. టీవీఎస్ ఓపెన్ మొబిలిటీ ప్లాట్‌ఫారమ్, టీవీఎస్ మొబిలిటీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కార్యక్రమాలను ప్రారంభిస్తారు. చిదంబరనార్ ఓడరేవులో ఔటర్ హార్బర్ కంటైనర్ టెర్మినల్‌కు, దేశంలోనే తొలి గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా పోర్టులను తీర్చిదిద్దే ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేస్తారు.తమిళనాడులో రైలు ప్రాజెక్టులను ప్రధాని మోదీ జాతికి అంకితం చేస్తారు. కొత్త రహదారులను ప్రారంభిస్తారు. మహారాష్ట్రలో నీటిపారుదల ప్రాజెక్టులతో సహా పలు అభివృద్ధి పనుల నిమిత్తం రూ.4,900 కోట్ల ప్రాజెక్టులను ప్రారంభిస్తారు.

**మహా రైతులు, మహిళలతో సంక్షేమం ఊసు**

మహారాష్ట్ర పర్యటనలో రైతులతో ప్రధాని మోదీ సమావేశం అవుతారు. పీఎం-కిసాన్,నమో షెత్కారీ మహాసన్మాన్ నిధి పథకాల కింద నిధులను విడుదల చేస్తారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు నిధులు విడుదల చేస్తారు. ఓబీసీలబ్ధిదారుల కోసం ఆవాస్ ఘర్కుల్ యోజనను ప్రధాని మోదీ ప్రారంభిస్తారు. యావత్మాల్ నగరంలో పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించనున్నారు.

## నాటికి భారత్ మూడో ఆర్థికశక్తిగా ఎదుగుతుంది:రక్షణశాఖ మంత్రి రాజనాథ్ సింగ్

విశాఖపట్నం, ఫిబ్రవరి27 :
2027 నాటికి ప్రపంచ దేశాల్లోనే భారత్ మూడో ఆర్థిక శక్తిగా ఎదుగుతుందని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజనాథ్ సింగ్ అన్నారు. విశాఖలోని భారత్ రైజింగ్ ఎలైట్ పేరిట మేధావుల సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ%ిొ%. భాష, ప్రాంతీయ వాదం పేరుతో దేశ సమగ్రతకు నష్టం కలిగించే చర్యలు అడ్డుకోవాలని, సౌత్, నార్త్ ఇండియా పేరుతో విభజన కోసం రాజకీయ కుట్రలు జరగుతున్నాయన్నారు. బీజేపీ ఉత్తరాది పార్టీ కనుక దక్షిణాదిలో పనేంటిని అడుగుతున్నారని, హిందీ మాట్లాడని రాష్ట్రాల్లోనూ తాము అధికారంలో ఉన్నామన్నారు. ఏపీలో బీజేపీకి గతం కంటే ఓటు బ్యాంక్ పెరిగిందని, బీజేపీ ఏదో ఒక రోజు అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కుటుంబ పాలన, అవినీతి అనే అంశాలు కాంగ్రెస్ పార్టీకి అమ్మలాంటివి అని రాజ్‌నాథ్ సింగ్ ఆరోపించారు.
%ు్ట్రఱం అం ఖ ఎశీఋశ్రీ ఙఱఅఎశీఙ.ం్ట్రవ ఎవంఱు ఞశీబశ్రీం అశీ ఎవ శ్రీశీుఎవం, వఱ్ట్రవతీ ఎవఋఱబంవ్ ్ట్రవ ంవతీఱవతీ శీతీ అవ్‌ఙశీతీఎ ఙుఱశ్రీవం శీతీ ఎవఋఱబంవ్ ్ట్రవ టశీతీఎ్ఞ అం అశీ ంబఙూఱఙూశీతీవం.ఖఱఱఎశీం.ఙశీఎ
%రాఫెల్ విమానాలను అడ్డుకునే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తే దేశీయ నైపుణ్యంతో అద్భుతమైన ఉత్పత్తిని సాధిస్తున్నామన్నారు. కేవలం రాజకీయాల కోసమే భారత జనతాపార్టీ లేదని, దేశాన్ని ప్రపంచ అగ్రస్థానంలో నిలపాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ట్రిపుల్ తలాక్, సివిల్ కామన్ కోడ్, అయోధ్య రామ మందిరం, ఆర్టికల్ 370 వంటి సాహసోపేత నిర్ణయాలు బీజేపీ అమలు చేసిందన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంతో భారత్ ప్రపంచ ఆర్థిక శక్తిగా అవతరించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తుందన్నారు. ప్రపంచంలోని యూరప్, అమెరికా వంటి దేశాలు సైతం ఆర్థికలోటు విషయంలో ఇబ్బందులు పడుతుంటే మోడీ చొరవతో భారత్‌లో ఆర్థికలోటును నియంత్రించగలిగామన్నారు. స్వప్రయోజనాల కంటే దేశ ప్రయోజానాలే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తుందన్నారు.




బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి మాట్లాడుతూ%ిొ% బీజేపీ అన్ని పార్టీల కంటే భిన్నమైనదని, పేదరిక నిర్మూలన, మహిళల రక్షణ, సాధికారతే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రధానమంత్రి స్వయం సహాయ యోజన, ముద్ర రుణాలను వినియోగించుకుంటూ మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారన్నారు. 2014 ముందు అప్పటి కేంద్ర ప్రభుత్వంలో కేవలం స్కామ్‌లు మాత్రమే ఉండేవని, మోడీ అధికారంలోకి వచ్చాక స్కీమ్‌లు అందుతున్నాయన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయడం లేదని, కేవలం లాభాల బాటలో పయనించే విధంగా కేంద్రం అడుగులు వేస్తుందన్నారు. ఇక విశాఖ రైల్వే జోన్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో భూమి కేటాయించకుండా ఆయా నెపాన్ని కేంద్రంపై నెట్టడం సరికాదన్నారు.
ఏపీ అభివృద్ధిని అగ్రగామిలో నిలబెట్టేందుకు తాము కట్టుబడి ఉన్నామని, అవినీతికి తావులేని పాలన అందిస్తామని, వచ్చే ఎన్నికల్లో తమను ఆశీర్వదించాలన్నారు. ఆంధ్రాలో ఒక్కసారి%ిొ%. కేంద్రంలో మరోసారి కేంద్ర సర్కార్ పేరిట ఎన్నికల ప్రచారాన్ని చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాజ్యసభ్య సభ్యులు జీవిఎల్ నరసింహారావు, సిఎం రమేష్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పివిఎన్ మాధవ్, పి.విష్ణుకుమార్ రాజు, కార్యదర్శి కాశీ విశ్వనాధరాజు, విశాఖ జిల్లా బీజేపీ అధ్యక్షుడు మేడపాటి రవీంద్రతో పాటు, పలువురు మహిళా ప్రతినిధులు, మేధావులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోక్ పాల్ చైర్మన్, ఇతర సభ్యులను నియమించిన రాష్టపతి ముర్ము

లోక్ పాల్ చైర్మన్ గా జస్టిస్ అజయ్ మాణిక్ రావు
ఆరుగురు సభ్యులను కూడా నియమించిన రాష్ట్రపతి
సంబంధిత ఉత్తర్వుల జారీ



అవినీతిని నిరోధించే క్రమంలో దేశ ప్రజల ప్రయోజనాలను కాపాడే ఉద్దేశంతో ఏర్పాటైన సంస్థ... లోక్ పాల్. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తాజాగా లోక్ పాల్ కు నూతన చైర్మన్, ఇతర సభ్యులను నియమించారు.
లోక్ పాల్ చైర్మన్ గా సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ అజయ్ మాణిక్ రావును నియమించారు. ఆరుగురు సభ్యులను కూడా నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో జ్యుడిషియల్ సభ్యులుగా జస్టిస్ లింగప్ప నారాయణస్వామి, జస్టిస్ సంజయ్ యాదవ్, జస్టిస్ రుతురాజ్ వ్యవహరిస్తారు. **ఇతర సభ్యులుగా సుశీల్ చంద్ర, పంకజ్ కుమార్, అజయ్ టిర్కీలను నియమించారు.**
లోక్ పాల్ లో గరిష్ఠంగా ఎనిమిది మంది వరకు సభ్యులను నియమించే వీలుంటుంది. అయితే వీరిలో నలుగురు న్యాయ నిపుణులు ఉండాలన్న నిబంధన ఉంది.

## పొదుపు చేయడాన్ని ప్రతి ఒక్కరు అలవాటుగా చేసుకోవాలి



ప్రజా గొంతుక గద్వాల టౌన్.....................

పొదుపు చేయడాన్ని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి పీ.డీ నర్సింగ రావు పేర్కొన్నారు.

మంగళవారం జిల్లా కేంద్రంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా చేపట్టిన 2కె రన్ కార్యక్రమాన్ని కృష్ణవేణి చౌక్ వద్ద జెండా ఊపి అయన ప్రారంభించారు. కృష్ణవేణి చౌక్ నుంచి రాజీవ్ మార్గ్ వరకు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ కోనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 26 నుంచి మార్చి 2 వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారాన్ని పాటిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎల్డీఎం అయ్యపు రెడ్డి, ఈ.డి ఎస్.ఈ కార్పోరేషన్ రమేష్ బాబు , పశుసంవర్ధకశాఖ వెంకటేశ్వర్లు , డి.వై.ఎస్.ఓ బి.ఎస్ ఆనంద్, వివిధ శాఖల అధికారులు,బ్యాంక్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవాలయ పునర్నిర్మానానికి 15 వేల రూపాయల విరాళం



ప్రజా గొంతుక గద్వాల టౌన్:

. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం లోని నల్లకుంట శివాలయం పునర్నిర్మాణం కోసం కె. శ్రీకాంత్ కుమార్ అనే దాత 15వేల రూపాయలు విరాళంగా చందా రాయడం జరిగింది. విరాళాల సేకరణలో భాగంగా మంగళవారం నాడు శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున దేవాలయ ట్రస్ట్ కమిటీ చైర్మన్ పులిపాటి వెంకటేష్, కార్యదర్శి బొట్టు సుధాకర్, కోశాధికారి శాసనూరు నాగ రాజు శెట్టి, ఉపాధ్యక్షులు కొత్త కృష్ణయ్య, సోనీ వెంకటేష్, అల్లంపల్లి వెంకటేష్, వాల్మీకి రాజు తదితరులు పాల్గొన్నారు. ఇంకా కొత్తగా విరాళాలు ఇచ్చేందుకు ముందుకు వస్తున్న దాతలు కమిటీ సభ్యులకు సమాచారం అందజేస్తే వారి ఇంటికి వెళ్లి విరాళాలు స్వీకరించడం జరుగుతుందని ఈ కమిటీ సభ్యులు తెలిపారు. ఇంతకుముందే చందా రూపకంగా రాసిన దాతలు తమ తమ విరాళాలను చెల్లించాలని వారు కోరారు. విరాళాలు రాసిన వారికి, వారి కుటుంబ సభ్యులకు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లు ఆశీస్సులు ఇవ్వాలని ఆ భగవంతుని కృప మీకు ఎల్లవేళలా ఉండాలని ఆ భగవంతున్ని కోరుచున్నట్లు నల్లకుంట శివాలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## నూతనంగా నిర్మిస్తున్న శివాలయ నిర్మాణం కోసం 50 వేల రూపాయల విరాళం



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ ఫిబ్రవరి 27

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయ ఆలయానికి తమ వంతు సహాయంగా భక్తిశ్రద్ధతో ముందుకొచ్చి హిందుత్వాన్ని చాటుతో వంగేటి రాజిరెడ్డి వంగేటి ప్రతాపరెడ్డి 50 వేల రూపాయలు ఆలయ కమిటీ చైర్మన్ అంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శివ స్వాములు శ్రీకాంత్ పని భూషణ్ రాజు గౌడ్ గ్రామస్తులు రాజేందర్ రెడ్డి బ్రహ్మం దర్ ముదిరాజ్ పల్నాటి భాస్కర్ గోపి గౌడ్ మహేందర్ గౌడ్ నీలం నర్సింలు తదితరులు పాల్గొన్నారు ఆలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ నూతన శివాలయానికి విరాళం అందజేసిన ప్రతాప్ రెడ్డి రాజిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఎల్లవేళలా ఆ భగవంతుని కృప ఉండాలని ఆశిస్తున్నానని ఆయన అన్నారు

## పెద్దమ్మ తల్లి ఆశీస్సులు అందరి పై ఉండాలి కాంగ్రెస్ రాష్ట నాయకులు నీలం మధు ముదిరాజ్



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ ఫిబ్రవరి 27

పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్ అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గం కొల్చారం మండలం రాంపూర్ గ్రామంలో జరిగిన పెద్దమ్మ తల్లి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవానికి ఆయన హాజరయ్యారు. అమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుని పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘనస్వాగతం పలికి సత్కరించి అమ్మ వారి తీర్థ ప్రసాదాలు అందచేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో జరిగే ఉత్సవాలు,ఆధ్యాత్మిక కార్యక్రమాలతో భక్తి భావం పెరుగుతుందన్నారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో నెల్లి రాజు,జంగిటి మోహన్,ఆకుల రాజు,కాశం శ్రీనివాస్,దాకం యాదగిరి,కాశం మల్లేశం,రాము, గ్రామ పెద్దలు, ప్రజలు, ఉత్సవ నిర్వాహకులు, ఎన్,ఎం,ఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏ లేబర్ అడ్డాల మీద చూసినా పాలమూరు బిడ్డలే కనిపిస్తున్నారు

బీజేపీ నేత, టాలీవుడ్ నటుడు అభివన్ సర్దార్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



ఏ లేబర్ అడ్డాల మీద చూసినా పాలమూరు బిడ్డలే కనిపిస్తున్నారని బీజేపీ నేత, టాలీవుడ్ నటుడు అభివన్ సర్దార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పాలమూరు బాగు పడాలంటే బీజేపీతోనే సాధ్యం అవుతుందన్నారు.మంగళ వారం అయన విలేకరులతో ముచ్చటించారు. రాష్ట్రంలో ఉన్న 17 పార్లమెంట్ నియోజక వర్గాల్లో విస్తృతంగా విజయ సంకల్ప యాత్ర కొనసాగుతుందన్నారు. గత పది సంవత్సరాలుగా మోది చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే కార్యక్రమమే ఈ యాత్ర అన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపిన వ్యక్తి మన ప్రధాని మోడీ అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి పాటు పడుతున్న వ్యక్తి ప్రధాని మోడీ అని అయన తెలిపారు. మూడో సారి ప్రధాని కాబోతున్నది కూడా మన నరేంద్ర మోడీనే అన్నారు. మహిళలకు చట్ట సభలో 33శాతం రిజ్వేషన్ కల్పించి మహిళా సాధికారతకు పెంచిన వ్యక్తి మోడీ.. ముస్లిం మహిళలకు ట్రిపుల్ తలాక్ నుండి విముక్తి కల్పించి వారి మనసు గెలిచిన గొప్ప వ్యక్తి మన ప్రధాని బీజేపీ నేత, టాలీవుడ్ నటుడు అభివన్ సర్దార్ అన్నారు. అనేక ఏళ్ల నాటి అయోధ్య రామ మందిర నిర్మాణాన్ని చేసి చూపిన గొప్ప వ్యక్తి మన ప్రధాని మోడీ అని తెలిపారు.ఒక పేద కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి నరేంద్ర మోడీ అన్నారు. చాయి అమ్ముకున్న స్థాయి నుండి దేశ ప్రధానిగా ఎదిగిన వ్యక్తి మన ప్రధాని మోడీ అన్నారు. పేదరికం నుండి వచ్చాడు కాబట్టే పేద ప్రజలకు అండగా పరిపాలన చేస్తున్న వ్యక్తి మోడీ అన్నారు. ఆయన గొప్పతనం ప్రపంచం మొత్తం చూస్తోందన్నారు. భారత దేశ గొప్పదనాన్ని ప్రపంచానికి తెలిసేలా చేసిన వ్యక్తి మన ప్రధాని అన్నారు. దేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి.. చిన్న అవినీతి మచ్చ కూడా లేని ప్రధాని అని.. అలాంటి ప్రధాని మోడీ వేసుకునే దుస్తుల గురించి కామెంట్ చేస్తున్నారు కొంత మంది రాజకీయ నేతలు అంటూ మండిపడ్డారు. మోడీ నీ విమర్శించే అర్హత వారికి లేదని మరొక సారి గుర్తు చేస్తున్నా అన్నారు. యూపీఏ హయాంలో 2జి 3జీ స్కాంలు చేసిన చరిత్ర వాళ్ల మంత్రులది అన్నారు. కానీ మోడీ హయాంలో ఒక్క చిన్న అవినీతి మరక లేకుండా ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. దేశ వ్యాప్తంగా రోడ్లు, రైల్వే రవాణా సదుపాయాలు ఆధునీకరించి ప్రజలకు సౌకర్యాలు అందించిన ప్రభుత్వం మోడీ ది అన్నారు. ఇప్పుడు పేదలకు నేరుగా కేంద్ర పథకాలు వారి బ్యాంక్ అకౌంట్ కి చేరున్నాయన్నారు. రాజీవ్ గాంధీ హయాంలో దళారీ వ్యవస్థ వల్ల పేదలకు అందాల్సిన పథకాలు మధ్యలోనే మాయమయ్యేవన్నారు.

ఇప్పుడు దళారీ వ్యవస్థ లేకుండా చేసి పేద ప్రజలకు అండగా నిలిచింది మోడీ ప్రభుత్వం అన్నారు. 70 సంవత్సారాలు స్వతంత్ర దేశంలో మహిళలు బహిర్ భూమికి వెళ్ళే పరిస్థితి ఉండేదన్నారు. మహిళలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఇంటికి మరుగు దొడ్ల నిర్మాణానికి నిధులు సమకూర్చిందన్నారు. దేశ వ్యాప్తంగా అర్హులైన పేద వారికి ఉచితంగా రేషన్ ద్వారా బియ్యం అందిస్తుందన్నారు. రైతులకు ఎరువులు ఉచితంగా అందించి వారికి సహకరించి రైతుల పక్షణా నిలిచిందన్నారు. ఏ తల్లులు పొగ గొట్టంతో ఊది వంట చేస్తూ ఇబ్బంది పడకూడదని మన మోది ఉజ్వల పథకం ద్వారా గ్యాస్ సిలిండర్ అందించారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పాలమూరును దత్తత తీసుకుంటా అని కేసీఆర్ అన్నారని, బొంబాయి బొగ్గుబాయి వలసలు లేకుండా పాలమూరు ను మారుస్తా అని కేసీఆర్ ప్రగాల్బాలు పలికాడన్నారు. గెలిచిన తరువాత పాలమూరు ప్రజలను మోసం చేశాడన్నారు. ఇంకా పాలమూరులో వలసలు కొనసాగుతున్నాయన్నారు. ఏ లేబర్ అడ్డా ల మీద చూసినా పాలమూరు బిడ్డలే కనిపిస్తున్నారని.. అందుకే మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ కి పాలమూరు ప్రజలు బుద్ధి చెప్పారని బీజేపీ నేత, టాలీవుడ్ నటుడు అభివన్ సర్దార్ కీలక వ్యాఖ్యలు చేశారు. పాలమూరు బాగు పడాలంటే బిజెపి తోనే సాధ్యం అవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పాలమూరు ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఎన్నికల్లో గెలిచే వరకు ఒకలాగా.. గెలిచిన తరువాత మరోలాగా కాంగ్రెస్ ప్రవర్తిస్తుందన్నారు. ఒడ్డు చేరేవరకు ఓడ మల్లయ్య.. ఒడ్డు చేరాక బోడ మల్లయ్య అన్నట్టు ఉంది కాంగ్రెస్ సంగతి అన్నారు. ఆరు గ్యారెంటిల పేరిట మభ్య పెట్టిన కాంగ్రెస్.. అది అమలు చేయడానికి మాత్రం వెనుకాడుతుందన్నారు. తెలంగాణ బాగుండాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ కావాలన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ అధికారం సాధిస్తుందన్నారు. మోడీ గ్యారెంటీ అంటే అది తప్పకుండా నెరవేరుతుందని అర్థం.. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు ఒక్కటే అన్నారు. గతంలో కూడా ఇద్దరూ కలిసి పొత్తు పెట్టుకున్న చరిత్ర వాళ్ళదన్నారు. రెండు పార్టీలు కలిసి తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. 17 పార్లమెంట్ స్థానాల్లో ఒంటరిగానే బీజేపీ పోటీ చేస్తుందన్నారు. ఖచ్చితంగా మెజారిటీ స్థానాలు సాధించడమే బీజేపీ లక్ష్యమన్నారు. ఈ సారి ఓవైసీ కోటను కూడా బద్దలు కొట్టి హైదరాబాద్ పార్లమెంట్ లో బీజేపీ గెలుస్తుందని బీజేపీ నేత,టాలీవుడ్ నటుడు అభివన్ సర్దార్ ధీమా వ్యక్తం చేశారు.

## చేతివృత్తుల పై ఆధారపడిన వారు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా అదనపు కలెక్టర్ మునిని వెంకటేశ్వర్లు

ప్రజా గొంతుక గద్వాల టౌన్............



చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారందరూ ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మునిని వెంకటేశ్వర్లు అన్నారు

. మంగళవారం గద్వాల్ జిల్లా కేంద్రంలోని అక్షయ గ్రాండ్ హోటల్ నందు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సంప్రదాయ కుల వృత్తులను లాభదాయకంగా మార్చడం, కుల వృత్తి, చేతివృత్తిదారుల సంక్షేమం, ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించేందుకు ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. 18 కేటగిరీలలో పని చేస్తున్న చేతివృత్తులపై ఆధారపడి జీవించే వారికి ఈ పథకంలో ఆర్థిక సాయం అందిస్తారన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన వారిని ఎంపిక చేసి నైపుణ్యం మెరుగుదల కోసం 5 రోజుల పాటు నైపుణ్యంలో అడ్వాన్సు శిక్షణ అందించడం జరుగుతుందని, శిక్షణ కాలంలో రోజుకు 500 రూపాయల చొప్పున స్టైఫండ్ చెల్లిస్తారని మరియు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ధ్రువీకరణ పత్రం, గుర్తింపు కార్డు జారీ చేయబడుతుందన్నారు. లబ్ధిదారులకు 5 శాతం వడ్డీతోరూ. 3 లక్షల వరకు రుణ సహాయం అందించనున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు తమ వివరాలను ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. ఆధార్ కార్డు, బ్యాంకు పాసు పుస్తకం, రేషన్ కార్డు వంటి ధ్రువీకరణ పత్రాలతో డాక్యుమెంట్లు, ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ ఫోన్ నంబర్ జత చేసి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకోవాలన్నారు. పీ.ఎం విశ్వకర్మ యోజన కింద దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని విశ్వకర్మలు తయారుచేసే వస్తువులకు సరైన మార్కెటింగ్ వసతి లభించేలా ఎం.ఎస్.ఎం.ఈ కృషి చేస్తుందని అన్నారు. ఇలా అనేక ప్రయోజనాలతో కూడుకుని ఉన్న పీ.ఎం విశ్వకర్మ పథకం గురించి గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరు ప్రయోజనం పొందాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి యాదగిరి , ఎం.ఎస్.ఎం.ఈ సహాయ సంచాలకులు బి. శ్రీధర్ , మున్సిపల్ కమిషనర్ శంకర్ సింగ్ , డి.ఆర్.డి.ఓ. పి.డి నరసింగ రావు, డి.ఎల్.పి.ఓ వెంకట్ రెడ్డి, ఎల్డీఎం అయ్యపు రెడ్డి, పీఎం విశ్వకర్మ యోజన జిల్లా కో-ఒర్డినటర్ శేఖర్, సంబంధిత 18 రకాల చేతి వృత్తిదారులు , తదితరులు పాల్గొన్నా

## విజయ సంకల్పయాత్రను విజయవంతం చేయాలి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ ఫిబ్రవరి 27

ఈనెల 28వ తారీఖున జహీరాబాద్ లో 29వ తారీఖున నారాయణ ఖేడ్ జరగబోయే భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలోవిజయసంకల్పయాత్రను రథయాత్ర ను రెండు నియోజకవర్గాల్లో విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షురాలు గోదావరి రెడ్డి ప్రత్యేక సమావేశాలు నిర్వహించి వివరించడం జరిగింది. జహీరాబాద్ నిర్వహించిన సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున పాటిల్, జనరల్ సెక్రటరీ కొలుకూరి రాజశేఖర్ రెడ్డి, మాణిక్యరావు, కన్వీనర్ జనార్దన్ రెడ్డి, జగన్, బిజెపి సీనియర్ నాయకులు సుదీర్ బండారి, జరా సంఘం మండల్ అధ్యక్షులు విశ్వనాథ్, జహీరాబాద్ టౌన్ అధ్యక్షులు విశ్వనాథ స్వామి, జహీరాబాద్ మండల అధ్యక్షులు దుర్గయ్య కోహిర్ మండల అధ్యక్షులు వైద్యనాథ్, మగడంపల్లి మండల్ అధ్యక్షులు శ్రీకాంత్, న్యాలకల్ మండల్ అధ్యక్షులు ఓంకార్ మరియు నారాయణఖేడ్ లో నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, యాత్ర ప్రముఖ బాల్ రెడ్డి , మాజీ శాసనసభ సభ్యులు జైపాల్ రెడ్డి, యాత్ర ప్రబారి బద్దం మైపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, కన్వీనర్ రజనీకాంత్

## ఇంటర్ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి




ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకిర్ నాగార్జున సాగర్ నియోజక వర్గం

హాలియా:భారత విద్యార్థి ఫెడరేషన్ఎస్ ఎఫ్ ఐ సాగర్ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్ మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థుల కు వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్ష కేంద్రాలలో విద్యార్థుల కు అన్ని సౌకర్యాలు కల్పించాలనీ స్థానిక హాలియా పట్టణ కేంద్రం లో ఏర్పాటు చేసినటువంటి సమావేశం లో ఆయన కోరారు రాష్టం లో జరిగే అన్ని పరీక్ష కేంద్రాలు విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలనీ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని అన్నారు.పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు లైటింగ్,ఫ్యాన్, వెలుతురు ఉండేలా ఉన్నతధికారులు పక్కడబందిగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ఉపాధ్యాయులు తల్లితండ్రులు ప్రోతహించాలని అన్నారు.విద్యార్థి కమిటీ పక్షాన అందరికి ఆల్ ది బెస్ట్ తెలుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు నల్లబెల్లి జగదీశ్, డివిజన్ కమిటీ సభ్యులు చందు, సాయి, నవీన్, గోపి రంగా తదితరులు పాల్గొన్నారు.

# మీడియా అకాడమీ ఛైర్మన్ నియామకంపై ఐజేయూ మండల కమిటీ హర్షం

ప్రజా గొంతుక /కొత్తగూడ /ఫిబ్రవరి /27

కొత్తగూడ :తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా ఐజేయూ జాతీయ అధ్యక్షుడు కె.శ్రీని వాస్ రెడ్డి నియామకంపై కొత్తగూడ మండల ఐజేయూ అద్యక్షులు ఎస్ .కె .సల్మాన్ పాషా హర్షం వ్యక్తం చేశారు .మంగళవారం నాడు ఐజేయూ అధ్వర్యంలో ఒక ప్రకటన విడుదల చెయడం జరిగింది .ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయూ )కొత్తగూడ మండల అద్యక్షులు ఎస్ .కె .సల్మాన్ పాషా మాట్లడుతూ ఐజేయూ జాతీయ సంఘం జర్నలిస్టుల సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కారం చేస్తుందని పేర్కొన్నారు. ఐజేయూ సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి శ్రీనివాస్ రెడ్డికి మీడియా అకాడమీ చైర్మన్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నామన్నారు.

జర్నలిస్టుల హక్కులు ,సంక్షేమం కోసం దశాబ్దాల పాటు పోరాటం చేసిన వ్యక్తికి మీడియా అకాడమీ చైర్మన్ పదవి ఇవ్వడంతో సంపూర్ణ న్యాయం జరుగుతుందని, 1996లో ప్రెస్ అకాడమీ ఏర్పడగా మొదటి చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన ఆయన మరో మారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మీడియా అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించనున్నారు అని ,జర్నలిస్టుల సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగిన వ్యక్తికి మీడియా అకాడమీ చైర్మన్ రావడం శుభ సూచికం అన్నారు. కె శ్రీనివాస రెడ్డి హయాంలో సంపూర్ణ న్యాయం జరుగుతుందని తెలంగాణ జర్నలిస్టులు పూర్తి విశ్వాసంతో ఉన్నట్లు పేర్కొన్నారు.

తెలంగాణ ఆవిర్భావం అనంతరం జర్నలిస్టుల స్థితిగతులు మారతాయని ఆకాంక్షించిన జర్నలిస్టులకు అనుకున్న మేర న్యాయం జరగలేదన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాబోయే రోజుల్లో జర్నలిస్టులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతనంగా తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా నియమించబడిన శ్రీనివాస్ రెడ్డి సైతం జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తారని తెలిపారు. జర్నలిస్టులకు రాబోయే రోజుల్లో అంతా మంచి జరుగుతుందని పేర్కొన్నారు..ఈ కార్యక్రమం లో ఐజేయూ మండల ప్రదాన కార్యదర్శి చాపల శ్రీనివాస్ ,ఉపాధ్యక్షులు నాంపెల్లి రాజుకుమార్ ,గోగు విజయ్ కుమార్ , దేసు వెంకటెశ్వర్లు ,ప్రచార కార్యదర్శి తీగల ప్రేం సాగర్ ,గంగిశెట్టి రాకేశ్ వర్మ



,ఉభాన్ని శ్రీహరి , కోశాదికారి బైరబోయిన అశోక్ ,ముఖ్య సలహాదారులు జంగల వినయ్ కుమార్ ,పాలడుగు శ్రీదర్ ,ఆజ్మీర్ ,పరశురాములు ,బొజ్జ సునిల్ ,రాజు ,తదితరులు పాల్గొన్నారు ...

# అవాంతరాలు లేనివిద్యుత్ సరఫరా కొనసాగించాలి

ప్రజా గొంతుక/ కేసముద్రం/ ఫిబ్రవరి/ 27

విద్యుత్ సరఫరాలో ఎలాంటి అవాంతరాలు లేకుండా సరఫరాను
అందించేందుకు సిబ్బంది కృషి చేయాలని ట్రాన్స్కో మానుకోట డివిజనల్
ఇంజనీర్ విజయ్ ఆదేశించారు. కేసముద్రం మండల కేంద్రంలో మంగళవారము విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని కేసముద్రం, ఇనుగుర్తి మండలాల విద్యుత్ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పలు సూచనలు, ఆదేశాలు జారీ చేసారు. విద్యుత్ వినియోగదారులందరికీ నాణ్యమైన విద్యుత్ నిరంతరాయంగా అందించేలా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. లైన్ల మరమ్మతులు, ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మతులు జరిపే ముందు ఆయా వినియోగదారులకు,

పై అధికారులకు విధిగా ముందస్తు సమాచారం ఇవ్వాలని, ఆ తర్వాతనే సదరు పనులు కొనసాగించాలని సూచించారు. త్వరలో జరగనున్న ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సమయంలో సిబ్బంది అందు బాటులో ఉండాలని, సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం ద్వారా అర్హులైన వినియోగదారులందరికీ లబ్ధి చేకూరేలా చూడాలన్నారు.

వినియోగదారులు కూడా విద్యుత్ సంస్థకు సహకరించాలని, ప్రతి
వినియోగదారుడు మీటర్ ద్వారానే విద్యుత్ను వినియోగించుకోవాలని
కోరారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడవద్దన్నారు. సిబ్బంది కూడా విద్యుత్ చౌర్యాన్ని అరికట్టే చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక విద్యుత్ అధికారులు, సిబ్బంది విధుల పట్ల ఏమాత్రం



నిర్లక్ష్యం ప్రదర్శించినా సహించేది లేదన్నారు. వినియోగదారుల పట్ల దురుసుగా వ్యవహరించవద్దని, సౌమ్యంగా మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏ డి ఈ శ్రీనివాసులు, ఏఈ రాజు, ఏ ఈ శశిధర్ ఏ ఏ ఓ ఎం ఎం రమేష్ సబ్ ఇంజనీర్ కరుణాకర్ , విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# గండీడ్ మండల కేంద్రంలో చంద్రశేఖర్ ఆజాద్ గారి 93 వర్ధంతి చేయడం జరిగింది

ప్రజా గొంతుక న్యూస్గండీడ్ ఫిబ్రవరి 27

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ఇతను పండిత్ సీతారాం తివారి అగారని దేవి పుణ్య దంపతులకు జన్మించాడు తమ కొడుకుని సంస్కృతంలో పెద్ద పండితున్ని చేయడానికి కాశీలో చదివించాలని పట్టుదల ఉండేది కానీ ఆ పిల్లవాడికి చదువు పూర్తిగా అబ్బలేదు.చదువుకోడానికి తల్లిదండ్రులు చేసిన ఒత్తిడిని భరించలేక తన పదమూడవ ఏట ఇల్లు వదిలి ముంబై పారిపోయాడు ముంబైలో ఒక మురికివాడలో నివసించాడు బతకడానికి కూలి పని చేశాడు అనేక కష్టాలు పడ్డాడు అయినా ఇంటికి వెళ్లాలనిపించలేదు ఇంతటి కష్టాలకన్నా సంస్కృతం చదవడమే మేలనిపించింది రెండేళ్ల మురికివాడలో నికృష్టమైన జీవనం తర్వాత 1921 లోన వారణాసి వెళ్ళిపోయి అక్కడ సంస్కృత పాఠశాలలో చేరిపోయాడు అదే సమయంలో భారత స్వాతంత్రం కొరకు మహాత్మా గాంధీ చేస్తున్న సహాయనిరాకరోద్యమంతో దేశం యావత్తు అట్టుడికి పోతున్నది అప్పుడే చంద్రశేఖర్ ఆజాద్ తాను కూడా భారత స్వాతంత్రం కొరకు ఏదో ఒకటి చేయాలని నిర్ణయించుకున్నాడు అప్పుడు అతని వయసు 15 ఏళ్లు మాత్రమే ఉత్సాహంగా తన చదువుతున్న సంస్కృత పాఠశాల ముందే ధర్నా చేశాడు పోలీసులు వచ్చి పట్టుకెళ్ళి న్యాయస్థానంలో. నిలబెట్టారు న్యాయమూర్తి అడిగే ప్రశ్నలకు చంద్రశేఖర్ తలతిక్క సమాధానం చెప్పాడు నీ పేరు ఏంటి అని అడిగితే ఆజాద్ అని తండ్రి పేరు అడిగితే స్వాతంత్రం అని మీ ఇల్లు ఎక్కడ అని అడిగితే జైలు అని తలదిక్క సమాధానం చెప్పాడు న్యాయమూర్తి అతనికి 15 రోజుల జైలు శిక్ష విధించాడు శిక్షణ రద్దుచేసి 15 పోరాట దెబ్బలను శిక్షగా విధించాడు అతని ఒంటి మీద పడిన ప్రతి కోరడ దెబ్బ అతనికి తాను చేయవలసిన పనికి కర్తవ్య బోధ చేసింది ఆ విధంగా చంద్రశేఖర్ ఆజాద్ అయ్యాడు విప్లవకార్లంతా పోలీసుల చేతికి చిక్కారు ఒక చంద్రశేఖర్ ఆజాద్ తప్ప ఇతను అజ్ఞాతవాసంలోకి వెళ్లిపోయాడు చంద్రశేఖర్ ఆజాద్ 1928 సెప్టెంబర్ లో భగత్ సింగ్ వారితో కలిసి హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లిక్ అసోసియేషన్ అనే సంస్థను స్థాపించాడు వీరందరూ కలిసి లాలాలజపతిరాయ్ మరణానికి కారకుడు అయినా స్కాట్ అనే బ్రిటిష్ పోలీస్ అధికారిని



చంపాలనుకున్నారు ఆ కుట్రలో భాగంగా పొరపాటున తమ గురిపెట్టిన వ్యక్తి స్కాట్ అనుకోని సాండర్స్ అనే పోలీసును కాల్చారు కాల్పుల తర్వాత పారిపోతున్న భగత్ సింగ్ రాజు గురు దేవ్ సింగ్ అనే వారిని పోలీసు వారు వెంబడించి పట్టుకోగలిగారు. ఆ ముగ్గురు పెనుగులాడుతున్న సమయంలో చంద్రశేఖర్ ఆజాద్ కు తమ మిత్రులను కాపాడుకోవడానికి పిస్తోల్ పేల్చక తప్పలేదు శత్రువుల చేతుల్లో చావను అంటూ చిన్ననాడు చేసిన శపథం నిజం చేస్తూ పిస్తోల్ తన కంథ పై గురిపెట్టి పేల్చుకున్నాడు ఆజాద్ పోరాడిన తీరు భారతదేశ విప్లవ చరిత్రకే వన్నెతెచ్చిన ఘటన భారతీయ యువత ముందు నిలిచిన ఒక మహోజ్వల ఉదాహరణ చివరికి 1931 ఫిబ్రవరి 27వ తారీఖున చనిపోయాడు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య. రంగారెడ్డి పల్లి వివేకానంద, కొండాపూర్ చెన్నయ్య, కొండాపూర్ రాం చంద్రయ్య, కొండాపూర్ శ్రీహరి, సల్కర్ పేట్ బుడుగు వెంకటయ్య,పగిడ్యాల్ కావలి అంజిలయ్య, పెద్దవార్వాల్ జోగు నర్సింలు, పెద్దవార్వాల్ జోగు నరేష్,చిట్లపల్లి చిన్న నర్సయ్య,చిట్లపల్లి పెద్ద చెన్నయ్య, కొప్పుల మాసయ్య,సంటెమ్ అంజిలయ్య,జంగంరెడ్డి పల్లి పాలమురి ఎల్లప్ప,తదితరులు పాల్గొన్నారు.

## కల్పవృక్ష నారసింహస్వామికి ముడుపులు కట్టిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబం



ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:

భద్రాద్రిలో కొలువై ఉన్న కల్పవృక్ష నరసింహస్వామి ని వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మంగళవారం దర్శించుకుని, ముడుపులు కట్టారు. వీరికి ఆలయ నిర్వాహకులు, నృసింహ సేవా వాహిని అధ్యక్షులు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి ఘన స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు చేయించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.భద్రాద్రిలో కొలువై ఉన్న కల్పవృక్ష నారసింహస్వామి కోరిన కోర్కెలు తీరుస్తున్నాడని నమ్మి ముడుపు కడితే రక్షణ ఇచ్చి కాపాడుతూ ఆర్తజన రక్షకుడుగా నిలిచే దైవం కల్ప వృక్ష నారసింహుడని భక్తుల నమ్మకం. ఏనోట విన్నా కల్పవృక్ష నారసింహుని దివ్య లీలల గురించే స్వామివారి లీలలు అమోఘం అద్భుతం అంటూ పరవశించి పోతున్న భక్తులు.ఇక్కడ ముడుపులు కడితే కోరికలు నెరవేరతాయని భక్తుల విశ్వాసం ఒకవైపు మేడారం జాతరకు వెళ్ళేటప్పుడు, వచ్చేటప్పుడు ఎంతో మంది భక్తులు స్వామివారికి ముడుపులు చెల్లించి తరిస్తున్నారు. ఆర్థిక పరిస్థితి, కుటుంబ సమస్యలు, విద్య, ఉద్యోగం కొరకు ప్రతినిత్యం భక్తులు ముడుపులు కట్టుకోవడం ఇక్కడ విశేషం.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు
పానుగంటి పర్వతాలు డిమాండ్

ప్రజా గొంతుక :రంగా రెడ్డి జిల్లా బ్యూరో



జిల్లాలో ఉన్న గ్రామ పంచాయతీ లాలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసి జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వివిధ గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న డ్రైవర్లకు లైసెన్స్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. చనిపోయిన కార్మికులకు ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి నెల జీతాలు మొదటి వారంలోఇవ్వాలని అధికారులకు విజ్ఞప్తి చేశారుగతరాష్ట్ర ప్రభుత్వం కార్మికులను పర్మినెంట్ చేస్తానని మోసం చేసిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అయినా కార్మికులందరినీ పరమనేని చేసి రెగ్యులర్ ఉద్యోగులను గుర్తించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల మీద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాబోయే కాలంలో పోరాటాలు నిర్వహిస్తుందని ఆయన తెలిపారు..

## రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఆకాంక్ష విద్యార్థి ఎంపిక



ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకిర్ నాగార్జున సాగర్ నియోజక వర్గం

67 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14 క్రికెట్ పోటీలకు నల్లగొండ జిల్లా జట్టు తరుపునఆకాంక్ష స్కూల్, హాలియా విద్యార్థి ఆర్. దత్తు (9వ తరగతి) ఎంపికయ్యాడని పాఠశాల కరస్పాండెంట్ మేడిపల్లి మోహన్ రావు తెలిపారు.ఎంపికైన విద్యార్థి ఈ నెల 26,27,28,29 వ తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల లో జరిగే పోటీలలో పాల్గొంటాడు అని తెలిపారు.ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుడు ఆవుల చంద్రశేఖర్ ను మరియు ఎంపికైన విద్యార్థి దత్తు ను పాఠశాల కరస్పాండెంట్ మేడిపల్లి మోహన్ రావు మరియు ప్రిన్సిపాల్ మోదాల రవీందర్ అభినందించారు. ఈ కార్యక్రమములో పాఠశాల అద్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ 125 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక



ప్రజా గొంతుక న్యూస్/ కుత్బుల్లాపూర్ రంగారెడ్డి జిల్లా/బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ప్రతిపాదించిన 125 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి ఆమోదించడం జరిగింది. డివిజన్ అధ్యక్షులుగా మొహమ్మద్ లాయక్, వైస్ ప్రెసిడెంట్లుగా రహీం ఖాన్, మోయిన్, మున్నా, అంజద్, రెహానా బేగం వర్కింగ్ ప్రెసిడెంట్లుగా షేక్ కలీం, జి.కిష్టా రెడ్డి, బి.అనిల్ రెడ్డి, ఎండి. అమీర్ అలీ, జనరల్ సెక్రటరీలుగా షేక్ అహ్మద్, డి.శ్రీనివాస రావు, జి.శ్రీలత జాయింట్ సెక్రెటరీలుగా %ంN%. అహ్మద్, కె. వెంకటేష్, %జు%.వంశీ, అసిఫ్, అజర్, సెక్రటరీలు గా అసిఫ్ మౌలానా, జాఫర్, వహీద్, లక్ష్మి ట్రెజరర్ విజయ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా గురు ప్రసాద్, శ్యామ్, సంగ్రామ్, బేబీ, భరత్, మహమ్మద్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలని ప్రతి ఒక్కరికి తెలియజేసి రాబోయే ఎంపీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని కోరారు.

## జమ్మికుంట పట్టణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)లో విద్యార్థులచే సైన్స్ ప్రయోగాల ప్రదర్శన

ప్రజాగొంతుక/హుజురాబాద్



కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం పత్రిక ప్రకటనలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల సదానందం మాట్లాడుతూ తేది: 28-02-2024 బుధవారం రోజున సర్ సి.వి. రామన్ ఆవిష్కరించిన రామన్ ఎఫెక్ట్ ను పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవంగా దేశమంతా జరుపుకుంటున్న సందర్భంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) జమ్మికుంటలో సైన్స్ ఫేర్ నిర్వహిస్తున్నాము. విద్యార్థిని, విద్యార్థులచే తయారుచేయబడిన సుమారు వంద వరకు సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమం గౌరవ జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ . %జష్ట్ర.ఎ.వా% జనార్దన్ రావు గారిచే ఉదయం 10-00 గం.లకు ప్రాంరంభించబడును కావున ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాలను తిలకించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరారు.

## సర్కిల్ ఇన్స్పెక్టర్ స్టేషన్లో పండ్ల ముక్క నాటారు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ చేతుల మీదుగా ఈ రోజు పోలీసు స్టేషన్ ఆవరణలో నేరేడు పండ్ల మొక్క నాటారు అనంతరం వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య వారికి శుభాకాంక్షలు తెలిపారు

ఈ సందర్భంగా సీఐ చంద్రమోహన్ మాట్లాడుతూ కాలుష్యం నివారించడానికి మానవాళి ప్రాణకోటి జీవులను బ్రతికించడానికి వర్షాలు కురవడానికి మూలాధారం చెట్లు. ఇలాంటి మంచి కార్యక్రమాలు ఎల్లప్పుడూ కొనసాగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఈ సామాజిక సేవ మహా అద్భుతమని సమ్మయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ షేక్ జానీ పాష, సోమ్లా నాయక్, జ్ఞానేశ్వర్ రావు, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.



# అనునిత్యం ప్రజాపక్షం

ప్రజా గొంతుక
:రంగా రెడ్డి జిల్లా బ్యూరో

ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా
ప్రజల సమస్యల పరిష్కారానికి
బలమైన తూటా లాంటి మాటలతో
ప్రగతి కోసం పాలకులను ప్రశ్నిస్తూ
అవినీతి అంతానికి సంసిద్ధమై
ప్రజల కళ్ళల్లో ఆనందాన్ని కల్పిస్తూ
పదునైన ప్రకటనలతో
పాలకులను నిలదీస్తూ
బలమైన పదాల అల్లికలతో
మార్పుకు నాంది పలుకుతూ
మన దేశ ప్రగతికి బలంగా
పునాది వేస్తూ అహర్నిశలు శ్రమిస్తూ
ప్రతిక్షణం ధర్మం స్థాపనకై.
నిజాయితీగా నిర్భయంగా పనిచేస్తూ
ధర్మదేవత కళ్ళల్లో వెలుగులు
నింపుటకై అవినీతిని అంతం చేస్తూ.
ప్రజాస్వామ్యాన్ని ప్రజలకు చేరువ చేస్తూ
పౌరుడిగా బాధ్యతను నిర్వహిస్తూ
ప్రగతి రథచక్రాలను చకచకా పరుగులెత్తిస్తూ
మన దేశ ప్రజల బాగు కోసం
నిరంతరం సైనికుడిగా పనిచేస్తూ
పత్రిక రంగానికి నూతన శోభను
వెలుగులను వెదజల్లుతూ
స్వేచ్ఛ జీవన గమనానికి
బంగారు బాటలు వేస్తూ
పత్రిక స్వేచ్ఛకు బలాన్ని కల్పిస్తూ
నిర్భయంగా నిజాన్ని వెల్లడిస్తూ
అభివృద్ధికై అందర్నీ చైతన్యం చేస్తూ
నిస్వార్థంగా చాలీచాలని జీవితాన్ని
కొనసాగిస్తూ ప్రజా గొంతుకవై
ముందడుగు లేస్తున్న ఓ ప్రజా నేస్తం
మీకు వందనం అభివందనం
వి.జానకి రాములు గౌడ్

# మూడు రోజుల మ్యాచ్ ల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు : రాచకొండ సీపీ తరుణ్ జోషి ఐపిఎస్

ప్రజా గొంతుక/ఉప్పల్ ప్రతినిధి :

ఉప్పల్ స్టేడియంలో మార్చి ఒకటి నుండి మూడు రోజుల పాటు రోజుకు రెండు టీ20 మ్యాచ్ లు,ఫిబ్రవరి పదిహేడవ తేదీన ప్రారంభమైన పదో ఎడిషన్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్-2024 క్రికెట్ పోటీలలో భాగంగా మార్చి ఒకటి నుండి మూడవ తేదీల మధ్య ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో మూడు రోజుల పాటు జరగనున్న టీ20 మ్యాచ్ ల నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్ల గురించి రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐపిఎస్ రాచకొండ డీసీపీలు, అదనపు డీసీపీలు మరియు ఏసిపిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీ శ్రీ తరుణ్ జోషి మాట్లాడుతూ ఉప్పల్ స్టేడియంలో జరిగే క్రికెట్ మ్యాచ్ ల నిర్వహణ ఎంతో ప్రతిష్టాత్మకమైనదని, రాచకొండ కమిషనరేట్ పరిధిలో క్రికెట్ పోటీలు నిర్వహించడం గొప్ప అవకాశం అని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, తగిన విధంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, వివిధ భాషల సినిమా తారలు పాల్గొనే సెలబ్రిటీ క్రికెట్ పోటీలు కావటం వల్ల భారీ సంఖ్యలో ప్రేక్షకులు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరుగనున్న అన్ని రకాల క్రికెట్ మ్యాచ్ ల నిర్వహణలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన అన్ని రకాల సెక్యూరిటీ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. టికెట్ల పంపిణీ సక్రమంగా జరిగేలా చూడాలని, సెలబ్రెటీ క్రికెట్ లీగ్ ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. కూల్ డ్రింక్స్, ఇతర ఆహార పదార్థాల ధరలు నిబంధనల మేరకు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్టేడియం పరిసరాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి



అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు అవసరమైన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరి కదలికలూ సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తం అవుతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిసిపి మల్కాజ్ గిరి పద్మజ ఐపిఎస్, ఎస్బి డీసీపీ కరుణాకర్, డీసీపీ క్రైమ్ అరవింద్ బాబు, ఎస్బి ఏసిపి శ్రీధర్ రెడ్డి, మల్కాజిగిరి ఏసిపి పురుషోత్తం రెడ్డి, కుషాయిగూడ ఎసిపి నరేష్ రెడ్డి, ఏసీపీ నరేందర్ గౌడ్, సెలబ్రెటీ క్రికెట్ లీగ్ ఫౌండర్ విష్ణు వర్ధన్ ఇందూరి మరియు బృంద సభ్యులు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన చిలువేరు సమ్మయ్య గౌడ్



ప్రజా గొంతుక/ కేసముద్రం/ ఫిబ్రవరి /27

కేసముద్రం మండలం బేరువాడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కనకదుర్గమ్మ ఆలయ నిర్మాణానికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కనకదుర్గ ఆలయ కమిటీకి 18,018 రూ రూపాయల (50 బస్తాల సిమెంట్) భారీ విరాళాన్ని చెక్ రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ ఇటీవల వివిధ గ్రామాలలో గుడి నిర్మాణాల అలంకరణ కొరకు గ్రానైట్ ను అందజేయడం అదేవిధంగా ఇప్పుడు కనకదుర్గమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి నా ద్వారా ఈ విరాళాన్ని అందజేయడం అదృష్టంగా భావించి దుర్గమ్మ తల్లి నాకు ఈ అవకాశం కల్పించినందుకు సంతోషిస్తూ ఆలయ కమిటీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. అదేవిధంగా ఎంపీటీసీ బోడ కవితా రాజేందర్,మాజీ ఉప సర్పంచ్ రాజమణి బీముడు,ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మేము అడిగిన వెంటనే స్పందించి మాకు ఇంత పెద్ద సహాయాన్ని అందించినందుకు ఆ దుర్గమ్మ తల్లి ఆశీస్సులు వారికి వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉంటాయని కోరుకుంటూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు దామర కొండ ప్రవీణ్, గుగులోత్ మామ్,జి.హచ్యా,బోడ లక్ పతి, చిన్నహచ్యా, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జటిలంగా మారిన ఊరి మోరిల సమస్య.



ప్రజా గొంతుక న్యూస్ //
జనగామ జిల్లా నర్మేట మండలం బొమ్మ కూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రెండు మూడు వార్డులలో మురికి నీటి సమస్య తీవ్రతరం కావడంతో గ్రామపంచాయతీని గ్రామస్తులు ముట్టడించారు ఈ నేపథ్యంలో గ్రామ కార్యదర్శి పై అధికారులతో మాట్లాడి సర్వే చేయించి తగిన స్థలాన్ని గుర్తించి సమస్య లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా గ్రామస్తులు అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## బ్రతుకు దేరువు కోసం.
## ఆర్గనైజేషన్ పేరు చెప్పి అడుక్కునే వ్యక్తులు మాత్రమే.



యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి 27 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండలంలోని వెల్వర్తి గ్రామంలో మంగళవారం అనుమాన స్పదంగా. తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను గ్రామస్తులు పట్టుకొని పోలీసులకు అప్పగించినట్లు ఎస్సై డి మహేందర్ తెలిపారు గ్రామస్తులు చిన్నపిల్లలను కిడ్నాప్ చేసే వాళ్ళు అనుకోని వారిని బంధించి పోలీస్ స్టేషన్ కి అప్పగించారన్నారు ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఇప్పే సత్యాలు తండ్రి నారాయణ అతని భార్య హిప్ప మంగమ్మ బుడగజంగాలు కులం చెందిన వీరు బుడగ జంగాల పేట జూపాడు బంగ్లా కర్నూలు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ అని వారు చెప్పారని అన్నారు వీరు ప్రస్తుతం మదర్ ల్యాండ్ వెల్ఫేర్ మరియు ఎడ్యుకేషన్స్ సొసైటీ పేరుతో ఉన్న ఓల్డ్ ఏజ్ హెూంపర్ అర్బన్ అనే సంస్థ కోసం అన్ని ఊర్లు తిరుగుకుంటూ విరాలు సేకరిస్తామని తెలిపారని ఆయన అన్నారు ఇట్టి వ్యక్తులు పిల్లలను ఎత్తు పోయే వ్యక్తులు కారన్నారు వీరిని సత్ప్రవర్తన కోసం మండల తాసిల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగిందనీ ఎస్సై డి మహేందర్ తెలిపారు

## 7 లక్షల 88 వేల రూపాయల చెక్కును అందజేసిన రాచకొండ సి పి తరుణ్ జోషి ఐ పి ఎస్

యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి 27 వలిగొండ ప్రజా గొంతుకప్రతినిధి



వలిగొండ మండల పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా పనిచేసిన నూకల నర్సిరెడ్డి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించడం పట్ల రాచకొండ పోలీస్ కమిషనరేట్. నేరేడ్మెట్ కార్యాలయం నందు. డాక్టర్ తరుణ్ జోషి ఐపీఎస్ రాచకొండ పోలీస్ కమిషనర్ నూకల నర్సిరెడ్డి భార్య పద్మకు భద్రత నుండి . ఏడు లక్షల 88 వేల రూపాయల చెక్కును

అందజేశారు మిగతా బెనిఫిట్స్ త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని రాచకొండ సిపి సంబంధిత అధికారులు ఆదేశించారు

## అవాంతరాలు లేని విద్యుత్ సరఫరా కొనసాగించాలి

ప్రజా గొంతుక/ కేసముద్రం/ ఫిబ్రవరి/ 27



విద్యుత్ సరఫరాలో ఎలాంటి అవాంతరాలు లేకుండా సరఫరాను

అందించేందుకు సిబ్బంది కృషి చేయాలని ట్రాన్స్కో మానుకోట డివిజనల్

ఇంజనీర్ విజయ్ ఆదేశించారు. కేసముద్రం మండల కేంద్రంలో మంగళవారము విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని కేసముద్రం, ఇనుగుర్తి మండలాల విద్యుత్ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పలు సూచనలు, ఆదేశాలు జారీ చేసారు. విద్యుత్ వినియోగదారులందరికీ నాణ్యమైన విద్యుత్ నిరంతరాయంగా అందించేలా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. లైన్ల మరమ్మతులు, ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మతులు జరిపే ముందు ఆయా వినియోగదారులకు,పై అధికారులకు విధిగా ముందస్తు సమాచారం ఇవ్వాలని, ఆ తర్వాతనే సదరు పనులు కొనసాగించాలని సూచించారు. త్వరలో జరగనున్న ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సమయంలో సిబ్బంది అందు బాటులో ఉండాలని, సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం ద్వారా అర్హులైన వినియోగదారులందరికీ లబ్ది చేకూరేలా చూడాలన్నారు. వినియోగదారులు కూడా విద్యుత్ సంస్థకు సహకరించాలని, ప్రతి

వినియోగదారుడు మీటర్ ద్వారానే విద్యుత్తు వినియోగించుకోవాలని

కోరారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడవద్దన్నారు. సిబ్బంది కూడా విద్యుత్ చౌర్యాన్ని అరికట్టే చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక విద్యుత్ అధికారులు, సిబ్బంది విధుల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించినా సహించేది లేదన్నారు. వినియోగదారుల పట్ల దురుసుగా వ్యవహరించవద్దని, సౌమ్యంగా మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏ డి ఈ శ్రీనివాసులు, ఏఈ రాజు, ఏ ఈ శశిధర్ ఏ ఏ ఓ రమేష్ సబ్ ఇంజనీర్ కరుణాకర్ , విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛంద ప్రజా సేవా చేసే సంస్థలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుంది



ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

భద్రాచలం స్వచ్ఛందంగా ప్రజాసేవ చేసే వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు సహకరిస్తుందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి సతీమణి, అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నందిని విక్రమార్క పేర్కొన్నారు, మంగళవారం స్థానిక శ్రీనిధి రెసిడెన్సి లో ఏర్పాటు చేసిన గ్లోబల్ హ్యూమానిటేరియన్ మిషన్ వ్యవస్థాపకులు సద్గురు మధుసూదన్ సాయి స్పిరిచువల్ స్పీచ్ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బడికి వెళ్తున్న విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని సద్గురు మధుసూదన్ సాయి ట్రస్ట్ వారు ప్రారంభిస్తున్నారని, దానికి 50% నిధులు ట్రస్టు సమకూరుస్తుందని మిగతా 50 శాతం నిధులు తెలంగాణ ప్రభుత్వం భరించే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కదృష్టికి తీసుకొని వెళ్తానని ఆమె తెలిపారు, ఈ పథకం ద్వారా రాష్ట్రంలో 25 లక్షల మంది బాలలకు పౌష్టిక ఆహారం అందుతుందని ఆమె తెలిపారు అదే విధంగా భద్రాచలం పుణ్యక్షేత్రం ప్రభావం కోల్పోతుందని భవిష్యత్తులో దేశం మొత్తం చర్చించుకునేలా అభివృద్ధి చేస్తామని ఆమె అన్నారు, ప్రపంచవ్యాప్తంగా 33 దేశాలలో సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి సద్గురు మధుసూదన్ సాయి గారిని ఆవిడ అభినందించారు అదేవిధంగా కార్యక్రమం నిర్వాహకులు వంగల శేషాద్రి గారిని మరియు వేణుమాధవ్ గొట్టిముక్కల గారిని వారు ప్రత్యేకంగా అభినందించారు, కార్యక్రమ నిర్వాహకులు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఉప ప్రధానార్చకులు శ్రీ కోటి రామస్వరూపాచార్య గారికి వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపి వేద ఆశీర్వచనం తీసుకున్నారు.

## రేణుకఎల్లమ్మ ఉత్సవాలు



హాజరైన మల్కాజ్గిరి మాజీఎమ్మెల్యే మైనాంపల్లి హనుమంతరావు
పాపన్నపేట, ప్రజా గొంతుక న్యూస్

పాపన్నపేటలో రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవం సందర్భంగ ఆలయాన్ని వివిధ రకాల బంతి పువ్వులతో, విద్యుదీపాలతో సుందరంగా అలంకరించారు. మంగళవారం నాడు గౌడ సంఘము ఆధ్వర్యంలో ఉదయం నుంచి కార్యక్రమం నిర్వహించారు. ఉదయం పెద్ద గౌడ కులస్థులు శుద్ధిగా తయారు చేసిన కల్లు కుండ, దున్న గౌడ కులస్థులు బొట్టు, వస్త్రా అలంకరణ, ఆభరణాల సామాగ్రి ఆనవాయితీ ప్రకారం డప్పుచప్పులతో అందరూ కలిసి మంగళ హారతులతో అమ్మవారి ఆలయానికి వెళ్లారు. ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించినారు. మధ్యాహ్నం పిండి వంటల నైవేద్యం అమ్మవారికి సమర్పించారు.. ఆలయ ప్రాంగణం ఎల్లమ్మ పాటలతో దద్దరిల్లింది. ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు విచ్చేసి ఎల్లమ్మను మరియు దుర్గమ్మమాను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కులస్తులు నరేందర్ గౌడ్ సత్య గౌడ్ ప్రవీణ్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ రెడ్డి.గోవింద్ నాయక్ శ్రీకాంత్ తప్ప ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్ నిటలాక్షప్ప. ముశెట్టి కిష్టయ్య గౌడయవజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# బంగ్లాదేశ్ ఫ్రెండ్ షిప్ క్యాంపులో ప్రాతినిధ్యం వహించిన సింగరేణి స్కౌట్స్: గైడ్స్

ప్రజా గొంతుక న్యూస్/ ఫిబ్రవరి 27/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం) సింగరేణి కాలరీస్ ,భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ మరియు బంగ్లాదేశ్ స్కౌట్స్ సంయుక్తంగా 2024 ఫిబ్రవరి 26 నుండి 2024 మార్చి02 వరకు పశ్చిమ బెంగాల్ రాష్ట్రం డార్జిలింగ్ జిల్లా కుర్సియాంగ్ నందు నిర్వహించే 2వ ఇండో-బంగ్లా స్కౌట్ స్నేహ శిబిరం నందు తెలంగాణ రాష్ట్రం తరపున జిఎం(పర్సనల్) వెల్ఫేర్ %ంఁ% ఆర్‌సి %ంఁ% సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ కే.బసవయ్య ఆధ్వర్యం లో సింగరేణి సంస్థ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రాతినిధ్యం వహిస్తున్నది.

ఈ సందర్భంగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ %ంఁ% ఆర్‌సి %ంఁ% సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ కే.బసవయ్య మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఈ క్యాంప్ కొరకు ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి భారత స్కౌట్స్ అండ్ సింగరేణి డిస్టిక్ అసోసియేషన్ నుండి రాజ్య పురస్కార్ కి అర్హత సాధించిన 11 మంది స్కౌట్స్ మరియు 03 యూనిట్ లీడర్స్ ను తెలంగాణ రాష్ట్రం తరుపున రెండవ బంగ్లాదేశ్ ఫ్రెండ్ షిప్ క్యాంప్ లో పాల్గొనటానికి తీసుకువచ్చామని తెలిపారు. ఈ ఫ్రెండ్ షిప్ క్యాంప్ లో భారత్ నుండి దాదాపు 300 మంది మరియు బంగ్లాదేశ్ నుండి 250 మంది వరకు స్కౌట్స్ గైడ్స్ లీడర్స్ పాల్గొన్నారు.ఈ క్యాంపు యొక్క ముఖ్య ఉద్దేశం వివిధ రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలు, వస్త్రధారణ, వంటకాల పై అవగాహన మరియు సాహసకృత్యాలు, సంప్రదాయక నృత్యాలు, విచిత్ర వేషధారణ అంతేకాకుండా భారత్ - బంగ్లాదేశ్ స్నేహపూర్వక ఆటలు, రెండు దేశాల స్కౌట్స్ మరియు గైడ్స్ మధ్య సాన్నిహిత్యం మరియు సోదరభావం పెంపొందే విధంగా ఈ క్యాంప్ ఉపయోగపడుతుంది. ఈ 2వ ఇండో-బంగ్లా స్కౌట్ స్నేహ శిబిరం నందు తెలంగాణ రాష్ట్రం తరపున జిఎం(పర్సనల్) వెల్ఫేర్ %ంఁ% ఆర్‌సి %ంఁ% సింగరేణి కాలరీస్



డిస్ట్రిక్ట్ సెక్రటరీ శ్రీ కే.బసవయ్య తో పాటు డివై.పిఎం %ంఁ% సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ కమిషనర్ బి.సుశీల్ కుమార్, యూనిట్ లీడర్లు , సింగరేణి ఎయిడెడ్ పాఠశాల, కొత్తగూడెం మరియు గోలేటి, మాస్టర్ ఈకే విద్యాలయం, శ్రీ శారదా విద్యాలయ విధ్యార్థులు పాల్గొన్నారు.

# ఆదర్శ పురుషుడు సంత్ సేవాలాల్ మహారాజ్. :శాసనసభ్యులు కోరం కనకయ్య.

ప్రజా గొంతుక న్యూస్/ ఫిబ్రవరి 27/

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (ఇల్లందు) సింగరేణి గ్రౌండ్స్ జె కే కాలనీ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో 2024 ఫిబ్రవరి 27 మంగళవారం ఏర్పాటుచేసిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ముగింపు ఉత్సవంలో భాగంగా భోగ బండారు కార్యక్రమం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు బంజారా సాంప్రదాయం ప్రకారం ఘనంగా స్వాగతం పలికారు. సంపత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి, భోగ్ బండారో, వింతీ కార్యక్రమాలను ప్రారంభించారు.

అనంతరం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆదర్శ పురుషుడని తెలిపారు. జాతి ఐక్యత కోసం అందరం పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. దేవుడిగా భావించి సంత్ శ్రీ సేవాలాల్ మహారాజులు కొలుస్తారని ఆయన తెలిపారు. శ్రీ సేవాలాల్ మహారాజ్ ప్రకృతి వన్యప్రాణులు రక్షించడం ద్వారా మానవ జన్మ సార్ధకత చేకూరాలని సూచించేవారని, ఆయన ఒక గొప్ప సంఘసంస్కర్త, ప్రకృతి ప్రేమికుడు ఆత్మ ఆధ్యాత్మిక గురువు బంజారాల సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షకుడు అని శాసనసభ్యులు కోరం కనకయ్య తెలిపారు.

అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ సేవాలాల్ చూపించిన మార్గంలో నడవాలి అని తెలిపారు. లంబాడి, బంజారా తెగల జీవన విధానం బాగుపడటానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని అటువంటి మహానీయుడైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జీవితం స్ఫూర్తిదాయకమని కలెక్టర్ తెలిపారు. ప్రతి బంజారా తెగలను



తండా జీవితం వైపు మళ్ళించారని, మద్యం మాంసాన్ని మాన్పించే ప్రయత్నం చేశారని, తెగల అభివృద్ధికి దేశమంతటా ప్రచారం చేసి పశుపోషణ ద్వారా జీవనం సాగించాలని అందరినీ ఒక తాటిపై నిలిపి అవగాహన కల్పించిన గొప్ప వ్యక్తి సంపత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు . ఇటువంటి మహనీయుడి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించటం అందులో నేను పాలుపంచుకోవడం చాలా సంతోషంగా ఉంది జిల్లా కలెక్టర్ ప్రియాంక అల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజ్ మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ కమిటీ సభ్యులు మరియు బెల్లయ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాల రామాలయంలో హనుమాన్ చాలీసా పారాయణం



ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:

పర్ణశాల శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో భద్రాచల సుందరాకాండ భక్త బృందం లక్ష్మీనగరం రామదండు భక్త బృందం వారి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం రామ రక్షా స్తోత్ర పారాయణం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 25 మంది భక్త భజన బృందం పాల్గొనగా వారికి పర్ణశాల ఆలయ ప్రత్యేక అధికారి అనిల్ కుమార్ అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో సుందరకాండ బృందం రామదండు బృందం ఆలయ ఇంచార్జ్ అధికారి ప్రసాద్, శేషం కిరణ్ కుమార్ ఆచార్యులు కంటెం రాము, శివ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు మండల అధ్యక్ష పదవి ఇవ్వాలి

**కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సందెల రాములు**

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం



జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బీసీకి అవకాశం కల్పించాలని బచ్చన్నపేట కాంగ్రెస్ మండల నాయకులు సందెల రాములు జనగామ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరు ప్రతాపరెడ్డికి మీడియా ద్వారా విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు కులగన మార్పుగా, బచ్చన్నపేట మండల అధ్యక్షులు బీసీలకు ఇవ్వాలని మండల బీసీ వర్గాలు కోరుకుంటున్నాయని,



ఇంతకుముందు మండలంలో రెండుసార్లు రెడ్డి సామాజిక వర్గానికి ఇవ్వడం జరిగిందని, ఈ సారి కచ్చితంగా బీసీకే మండల అధ్యక్షుడు ఇవ్వాలని, జనగామ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి మీడియా ద్వారా తెలియజేశారు.

# అడవులను కాపాడుకుందాం





## ములకలపల్లి అటవీ రేంజ్ అధికారి రవికిరణ్ వలస ఆదివాసీలకు అవగాహన,కొత్త ప్లాంటేషన్ నిర్మాణ ప్రాంతం పరిశీలన

ప్రజా గొంతుక ఫిబ్రవరి 27 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్

ములకలపల్లి మండలంలో ములకలపల్లి అటవీ రేంజ్ అధికారి రవికిరణ్ అడవులను కాపాడుకోవాలని కోరారు.మంగళవారం నాడు గుండాలపాడు అటవీ ప్రాంతంలో పోడు సాగులో ఉన్న వలస ఆదివాసీల పోడు భూములను సందర్శించి వారితో సమావేశం నిర్వహించారు.అడవులను నరికితే వచ్చే అనర్థాల గురించి వారికి వివరించారు.అటవీ హక్కుల క్రింద పోడు పట్టాలు పొందిన వారు ఆ ప్రాంతానికే పరిమితమై సాగు చేసుకోవాలని కోరారు.అడవుల మధ్యలో వ్యవసాయం చేసేవారు చుట్టూ ఉన్న అడవిని జాగ్రత్తగా కాపాడాల్సిన బాధ్యత వారిపై ఉందని గుర్తుచేశారు.ఎవరైనా కొత్తగా పోడు సాగుచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆంధ్ర తెలంగాణ సరిహద్దులో వలస ఆదివాసీల సహకారంతో కొత్త ప్లాంటేషన్ ఏర్పాటు కోసం వారితో చర్చించారు.ప్లాంటేషన్ కోసం సహకరించాల్సిందిగా కోరారు.సుమారు 50 హెక్టార్లలో 2024-2025 సంవత్సారానికి గాను కొత్త ప్లాంటేషన్ నిర్మాణం జరిగే ప్రాంతాన్ని సిబ్బందితో కలసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అటవీ సెక్షన్ అధికారి కోటేశ్వరరావు,నీలమయ్య,భాస్కర్,వెంకన్న,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ ఫ్రెండ్ షిప్ క్యాంపులో ప్రాతినిధ్యం వహించిన సింగరేణి స్కౌట్స్: గైడ్స్



ప్రజా గొంతుక న్యూస్/ ఫిబ్రవరి 27/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం)

సింగరేణి కాలరీస్ ,భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ మరియు బంగ్లాదేశ్ స్కౌట్స్ సంయుక్తంగా 2024 ఫిబ్రవరి 26 నుండి 2024 మార్చి02 వరకు పశ్చిమ బెంగాల్ రాష్ట్రం డార్జిలింగ్ జిల్లా కుర్సియాంగ్ నందు నిర్వహించే 2వ ఇండో-బంగ్లా స్కౌట్ స్నేహ శిబిరం నందు తెలంగాణ రాష్ట్రం తరపున జిఎం(పర్సనల్) వెల్ఫేర్ %ంఁ% ఆర్‌సి %ంఁ% సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ కే.బసవయ్య ఆధ్వర్యం లో సింగరేణి సంస్థ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రాతినిధ్యం వహిస్తున్నది.

ఈ సందర్భంగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ %ంఁ% ఆర్‌సి %ంఁ% సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ కే.బసవయ్య మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఈ క్యాంప్ కొరకు ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి భారత స్కౌట్స్ అండ్ సింగరేణి డిస్టిక్ అసోసియేషన్ నుండి రాజ్య పురస్కార్ కి అర్హత సాధించిన 11 మంది స్కౌట్స్ మరియు 03 యూనిట్ లీడర్స్ ను తెలంగాణ రాష్ట్రం తరుపున రెండవ బంగ్లాదేశ్ ఫ్రెండ్ షిప్ క్యాంప్ లో పాల్గొనటానికి తీసుకువచ్చామని తెలిపారు. ఈ ఫ్రెండ్ షిప్ క్యాంప్ లో భారత్ నుండి దాదాపు 300 మంది మరియు బంగ్లాదేశ్ నుండి 250 మంది వరకు స్కౌట్స్ గైడ్స్ లీడర్స్ పాల్గొన్నారు.ఈ క్యాంపు యొక్క ముఖ్య ఉద్దేశం వివిధ రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలు, వస్త్రధారణ, వంటకాల పై అవగాహన మరియు సాహసకృత్యాలు, సంప్రదాయక నృత్యాలు, విచిత్ర వేషధారణ అంతేకాకుండా భారత్ - బంగ్లాదేశ్ స్నేహపూర్వక ఆటలు, రెండు దేశాల స్కౌట్స్ మరియు గైడ్స్ మధ్య సాన్నిహిత్యం మరియు సోదరభావం పెంపొందే విధంగా ఈ క్యాంప్ ఉపయోగపడుతుంది.

ఈ 2వ ఇండో-బంగ్లా స్కౌట్ స్నేహ శిబిరం నందు తెలంగాణ రాష్ట్రం తరపున జిఎం(పర్సనల్) వెల్ఫేర్ %ంఁ% ఆర్‌సి %ంఁ% సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ శ్రీ కే.బసవయ్య తో పాటు డివై.పిఎం %ంఁ% సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ కమిషనర్ బి.సుశీల్ కుమార్, యూనిట్ లీడర్లు , సింగరేణి ఎయిడెడ్ పాఠశాల, కొత్తగూడెం మరియు గోలేటి, మాస్టర్ ఈకే విద్యాలయం, శ్రీ శారదా విద్యాలయ విధ్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయంలో చేవెళ్ల మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలనురాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పదేండ్ల నుంచి చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో కేవీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవలు నిర్వహించడం జరిగిందని అన్నారు. జస్టిస్ కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరణం ప్రహ్లాదన్న చేతుల మీదుగా తండ్రిని కోల్పోయిన 8వ, తరగతి పేద విద్యార్థి మన్సుర్ శాకు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.


ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఘనపురం వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ నీతికి,నిజాయితీకి, నిస్వార్థానికి నిలువెత్తు రూపం. చేవెళ్ల ప్రజల హృదయాలను గెలిచిన జనం కోసం తపించే నేత జనం మెచ్చిన మంచితనం చేవెళ్ల ప్రజల ప్రజా గొంతుక అని కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు గాదె మహిపాల్, జెకెఎంఆర్ ఫౌండేషన్ పరిగి ఇన్చార్జి రామచంద్రయ్య,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజియ్య,మాజీ సర్పంచ్ డాక్టర్ జానకిరామ్ చౌహన్, మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్ హనుమంతు,యువ మోర్చా మండల అధ్యక్షులు గడసు మహిపాల్,వార్డు సభ్యులు కట్టనిపల్లి, సీనియర్ నాయకులు నీరటి కర్ణయ్య స్వామి, మండల గరుడ వాలంటరీ భైరం నరేష్ స్వామి,గరుడ వాలంటరీ పాండు నాయక్,అనంతసాగర్ బూత్ అధ్యక్షులుపోశయ్య,బీరయ్య,లక్ష్మయ్య,వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాల రామాలయంలో హనుమాన్ చాలీసా పారాయణం



ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:

పర్ణశాల శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో భద్రాచల సుందరాకాండ భక్త బృందం లక్ష్మీనగరం రామదండు భక్త బృందం వారి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం రామ రక్షా స్తోత్ర పారాయణం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 25 మంది భక్త భజన బృందం పాల్గొనగా వారికి పర్ణశాల ఆలయ ప్రత్యేక అధికారి అనిల్ కుమార్ అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సుందరకాండ బృందం రామదండు బృందం ఆలయ ఇంచార్జ్ అధికారి ప్రసాద్, శేషం కిరణ్ కుమార్ ఆచార్యులు కంటెం రాము, శివ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఇంటా ఉచిత విద్యుత్ వెలుగు

**అసాధ్యమును సాధ్యం చేసి చూపించిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూకల బాల్రెడ్డి**

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

ఇచ్చిన ఆరు గ్యారంటీలో భాగంగా ప్రతి ఇంట గ్యాస్ భారం తగ్గనుందని, ప్రతి ఇంటికి ఉచితంగా 200 యూనిట్లు కరెంటు సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నూకల బాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకం, ఆరోగ్య శ్రీ పథకం అమలు చేసిందన్నారు .మరో రెండు పథకాలు అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. మహిళలకు ఉచితంగా ప్రయాణం కల్పించి వారి గుండెల్లో సంతోషాన్ని నింపిన రేవంత్ రెడ్డి నేడు వారి ఇంటిలో వెలుగులు నింపే పథకాలు ప్రారంభించారని అన్నారు. ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం, కేంద్ర బిజెపి ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచి పేదవాడి పై భారాన్ని వేసాయి అన్నారు. ఇది ప్రజా పాలన ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం కాబట్టి ప్రజల బాగోగులు తెలుసుకొని ప్రజల ఆర్థిక ఇబ్బందులు కలగకుండా ప్రజా పథకాలు అమలు చేస్తున్న ఏకైక కాంగ్రెస్ ప్రభుత్వమని తెలియజేశారు. త్వరలోనే రైతు రుణమాఫీ చేసి రైతుల గుండెల్లో కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని అన్నారు.

# పేదింటి ఆడపిల్లలకు కళ్యాణలక్ష్మి వరం



**- నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్**

మెదక్ ప్రజా గొంతుక

పేదింటి ఆడ పిల్లలకు కళ్యాణలక్ష్మి పథకం ఒక వరం అని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హావేళిఘణాపూర్ మండలంకు సంబందించి 47 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు.

# అట్టహాసంగా జనగామ జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ముగింపు వేడుకలు



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

గత మూడు రోజులుగా మినీ స్టేడియం ఇండోర్ ధర్మకంచలో తిప్పారపు పాల్ స్మారక జనగామ జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి జనగామ జిల్లా యువజన మరియు క్రీడల అధికారి వెంకట్ రెడ్డి మరియు జనగామ స్థానిక సీఐ రఘుపతి రెడ్డి మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది.20 సంవత్సరముల లోపు విభాగంలో మొదటి బహుమతి ఆదిత్య మరియు సుహాసులకు,రెండవ బహుమతి అంబటి రాకేష్ మరియు సాత్వికులు గెలుపొందడం జరిగింది.20 సంవత్సరాలు పైబడిన విభాగంలో మొదటి బహుమతి రామచందర్ మరియు బిన్నీ,రెండవ బహుమతి పెళ్లి మరియు మోబిన్లు గెలుపొందడం జరిగింది.బహుమతి ప్రధానోత్సవం లో స్థానిక జిల్లా యువజన మరియు క్రీడల అధికారి వెంకట రెడ్డి మాట్లాడుతూ మినీ స్టేడియంలో ఇండోర్ ను విద్యార్థులందరూ ఉపయోగించుకొని జనగామ జిల్లాకు జాతీయస్థాయిలో మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.స్థానిక సీఐ రఘుపతి రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా మానసిక పరిపక్వతకు కూడా ఎంతో ఉపయోగపడతాయని కావున యువత మొత్తం క్రీడల్లో ప్రతి దినము పాల్గొనాలని ఎలాంటి క్రీడల కైనా తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు గోపగోని సుగుణాకర్,జనగామ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు శాంసన్,జనగామ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి మనోజ్ కుమార్ మరియు కానుగంటి శేఖర్,పోతర్ల వినోద్,హరీష్,డాక్టర్ కమల్,డాక్టర్ లింగమూర్తి,అజీమ్,అఫ్సర్, నూరుద్దీన్,బాబా తదితరులు పాల్గొన్నారు.

# జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు రవీందర్ గౌడ్ అవిశ్వాసం పై హైకోర్టు స్టే ఇచ్చిన సందర్భంగాపలు ఆలయాలను దర్శించుకున్న జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ ఫిబ్రవరి 27

జిన్నారం మండల ఎంపీపీ రవీందర్ గౌడ్ పైన పెట్టిన అవిశ్వాసం పై హైకోర్టు స్పందిస్తూ వారికి స్టే ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి భారీ ర్యాలీని నిర్వహిస్తూ కొడకంచి గ్రామం లోని శ్రీ ఆదినారాయణ స్వామివారిని దర్శించుకున్నారు. మండల కేంద్రమైనటువంటి జిన్నారంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు తెలిపారు. అనంతరం సోలక్ పల్లి గ్రామంలోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి ఆలయం నందు 1116 కొబ్బరికాయలను కొట్టి మొక్కులు చెల్లించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిన్నారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి జిన్నారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే కృష్ణ గుమ్మడిదల మండల అధ్యక్షులు నర్సింగారావు ఎంపీటీసీ జానా బాయ్ ఎంపీటీసీ లావణ్య నరేష్ దోమడుగు ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్ జిన్నారం మండల మాజీ అధ్యక్షులు మద్ది వీరారెడ్డి నరేందర్ రెడ్డి ఉపాధ్యక్షులు రాజు గౌడ్ సీనియర్ నాయకులు జయప్రకాష్ మరియు ఉమ్మడి జిన్నారం మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.







# పంటలు ఎండుతున్నాయి చెరువులు, కుంటలు నింపండి

**తాసిల్దార్ కు వినతి పత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు**

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

బచ్చన్నపేట మండలలోని

చెరువులను కుంటలను దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీటిని నింపి రైతుల పంటలకు మీరు అందించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం రోజున సిపిఎం బచ్చన్నపేట మండలంలో ఆధ్వర్యంలో దేవాదుల ప్రాజెక్టు ద్వారా చెరువులను కుంటలను నింపాలని కోరుతూ మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ పాల్గొని మాట్లాడుతూ మండలంలో ఉన్న 9 పెద్ద చెరువులు 30 పైగా ఉన్న చిన్న చెరువులను, కుంటలను నింపి ఎండిపోతున్న పంటలకు నీరు అందించి రైతాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే వేసవికాలం సమీపిస్తున్న సందర్భంలో రెండు నుంచి మూడు మీటర్ల లోతు భూగర్భ జలాలు అడుగంటిపోయి కరువు ఏర్పడే ప్రమాదం ఉందని వారన్నారు. బచ్చన్నపేట ప్రాంతంలో వరి పంట మొక్కజొన్న పంటలు ప్రధాన పంటలుగా ఉన్నాయని బోర్ బావులు వ్యవసాయ వాగుల ద్వారా 20 వేల హెక్టార్లలో భూమిని సాగు చేస్తున్నారని బచ్చన్నపేట ప్రాంతం దక్షిణ భారతదేశంలోని ఎత్తైన ప్రాంతంగా ఉండడం వల్ల భూగర్భ జలాలు తొందరగా అడుగంటిపోయే ప్రమాదాలు ఉన్నాయని వారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల పంటలు ఎండిపోకుండా రైతన్న గారికి సాగునీరు అందించి ఆదుకోవాలని వారు కోరారు. గతంలో వడగండ్ల వాన ద్వారా వేలాది ఎకరాల పంటలు నష్టపోయి ఉన్నారని ఇప్పటివరకు రైతులకు పంట నష్టపరిహారం అందలేదన్నారు. ప్రభుత్వ అధికారులను అడిగితే ఎనిమిరేషన్ జరిగిందని ప్రభుత్వం దగ్గర నుండి నిధులు విడుదల కావడం లేదన్నారు




ఇప్పటికైనా కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం వడగండ్ల వాన ద్వారా పంటలు నష్టపోయిన రైతన్నకి ఎకరానికి 50వేల రూపాయల నష్టపరిహారాన్ని అందించి ఆదుకోవాలని వారు కోరారు. లేనిపక్షంలో రైతన్న సమీకరించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మినలాపురం ఎల్లయ్య బైరగోని బలరాం తాడెం రాములు పర్వతం నర్సింలు జ్ఞానయ్య కడకంచి మల్లేశం అమ్మరాజు నర్సింలు లక్ష్మి రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రోజున స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.పిల్లలే ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులుగా కలెక్టర్,డిఈవో,సిఈవో, ఎంఈ వో ఇతర అధికారులగా చక్కగా తమ పాత్రలో రాణించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ భూపాల్ రెడ్డి, ఉపాద్యాయులు బి సునంద,అవనిజ వాలంటీర్లు అనిత, శైలజ,పిల్లలను పాఠశాల నిర్వహణను చూసి ఆబినందించారు.పాఠశాల రిటైడ్ ప్రధానోపాధ్యాయులు కే మల్లేశంహాజరైనారు.స్వపరిపాలన దినోత్సవంను విద్యార్థు లందరు బాగా ఆనందించారు.

# మోదీ, అమిత్ షా ముద్దుల బిడ్డ కేసీఆర్

**ఐఎన్టియూసి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బుద్దారం మురహరి**



**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**

ప్రధాని మోదీ, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు మాజీ సీఎం కేసీఆర్ ముద్దుల బిడ్డ అని ఐఎన్టియూసి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బుద్దారం మురహరి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్లో బీఆర్ఎస్తో పాటు బీజేపీ హస్తం కూడా ఉందని ఆరోపించారు. గత సర్కార్లో జరిగిన అవినీతి నుంచి బీఆర్ఎస్ పార్టీని బీజేపీ కాపాడుతున్నదన్నారు. అవినీతి చేసిన ఎవర్నీ వదిలేది లేదని, అందులో బీజేపీ నేతల పాత్ర ఉన్నా వదిలిపెట్టమని ఐఎన్టియూసి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బుద్దారం మురహరి హెచ్చరించారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరినప్పటి నుంచి బీజేపీ, బీఆర్ఎస్ కలిసి రోజుకో డ్రామాకు తెరలేపుతున్నారని విమర్శించారు. ఇందులో భాగంగానే కవితకు సీబీఐ నోటీసుల పేరిట కొత్త నాటకం మొదలు పెట్టారన్నారు. బిజీగా ఉన్నానని చెప్తే కవితకు మినహాయింపు ఇస్తున్న దర్యాప్తు సంస్థలు.. సోనియా గాంధీ, హేమంత్ సోరెన్, ఇతర నాయకులకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. లిక్కర్ స్కాం వ్యవహారంతో బీఆర్ఎస్ను బీజేపీ లొంగదీసుకుందని ఐఎన్టియూసి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బుద్దారం మురహరి ఆరోపించారు. ఎమ్మెల్యేలు బీఆర్ఎస్కు, ఎంపీలు బీజేపీకి అనేలా ఆ రెండు పార్టీలు ఒప్పందం చేసుకున్నాయన్నారు. కవితను అరెస్ట్ చేయకపోవడం, రాష్ట్ర అధ్యక్షుడిగా బండిని మార్చడం ఇందులో భాగమని ఆరోపించారు. బీజేపీతో పొత్తో, ఎత్తో తెలియక కేసీఆర్ చిత్తయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియూసి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఎ.సాయిబాబా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్,లక్ష్మణ్ నాయక్,నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవతా దృక్పథాన్ని చాటుకున్న ఎస్ఐ కె.రంగారెడ్డి



ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ

మర్రిగూడ మండల ఎస్ఐ కె. రంగారెడ్డి ఒక వైపు డ్యూటీ మరో వైపు మానవత్వాన్ని చాటి తన ఔధార్యాన్ని చాటుకున్నారు.ఈ మధ్య కాలంలో రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పగిల్ల వెంకటేష్ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ మృతి చెందాడు.వెంకటేష్ కష్టం మీదే ఆధారపడి బ్రతుకున్న భార్య, ఇద్దరు చిన్నారులు ఉండటంతో, అతని మరణం కుటుంబాన్ని అంధకారంలోకి నెట్టివేసింది. మొదటి నుండే కష్టం చేసి బ్రతికే వీరి కుటుంబానికి, కనీసం సొంత భూమి కూడా లేదు. వెంకటేష్ అకాల మరణం గ్రామస్థులను సైతం కలచివేసింది. తోచిన సహాయం చేస్తూ వెంకటేష్ స్నేహితులు, వారి కుటుంబానికి చేదోడుగా నిలిచారు. ఈ పరిస్థితులను గమనించిన మర్రిగూడ ఎస్ఐ కె. రంగారెడ్డి వారి కుటుంబ పరిస్థితిని చూసి చలించిపోయారు. తన వంతుగా 10 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఎస్ఐ రంగారెడ్డి చేసిన సహాయానికి మండల ప్రజలు అభినందించారు. లాఅండ్ఆర్డర్ ని కంట్రోల్ చేస్తూనే, మరో పక్క తన సేవా గుణాన్ని చాటుకోవటం పట్ల పలువురు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలకు ఇన్విజిలేటర్ల కేటాయింపు

ప్రజా గొంతుక గద్వాల టౌన్:

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం లోని ఆరు ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలకు పరీక్షల నిర్వహణకు సంబంధించిన ఇన్విజి లేటర్లను కేటాయించారు. గద్వాల మండల విద్యాధికారి జి .సురేష్ పరీక్ష సెంటర్ల వారిగా మండల పరిధిలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వివిధ పాఠశాలకు సంబంధించిన వారిని ఇన్విజిలేటర్లుగా విధులు నిర్వహించాలని ఆయా పరీక్షా సెంటర్ లకు కేటాయించారు. గద్వాల మండల విద్యాధికారి జారీచేసిన ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణలో విధులు నిర్వహించాల్సిన ఇన్విజిలేటర్ల నియామక పత్రాలను ఆయా పరీక్ష కేంద్రాలకు క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఏ. శ్రీనివాసులు, ఎం ఐ ఎస్ వినోద్ కుమార్ లు మంగళవారం నాడు ఆయా పరీక్ష కేంద్రాలకు వెళ్లి వారికి అందజేశారు. జిల్లా కేంద్రంలోని జ్ఞాన ప్రభ జూనియర్ కళాశాలకు 17 మంది, కృష్ణవేణి జూనియర్ కళాశాలకు 04, సాధన జూనియర్ కళాశాలకు 06, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 04, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు 03, కొట్టం మాణిక్యమ్మ జూనియర్ కళాశాలకు 08 మంది ఉపాధ్యాయులను ఇన్విజిలేటర్లుగా విధులు నిర్వహించే బాధ్యతలను అప్పగిస్తూ ఈ మేరకు ఈ పరీక్షా కేంద్రాలకు, ఇన్విజిలేటర్లుగా నియమింపబడిన ఆయా ఉపాధ్యాయులకు వ్యక్తిగతంగా నియామక పత్రాలను అందజేశారు. ఆయా ఇన్విజిలేటర్లు తమ తమ కు కేటాయించిన పరీక్ష కేంద్రాలకు వెళ్లి రిపోర్ట్ చేయాల్సిందిగా వారికి తెలియజేస్తూ, ఆయా పరీక్ష కేంద్రాలలో ఆయా పరీక్షలకు సంబంధించిన పరీక్ష రోజు ఇన్విజిలేటర్ గా బాధ్యత నిర్వహించని రోజు వారు



తిరిగి తమ తమ పాఠశాలలకు వెళ్లి విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. ఆయా పరీక్షా కేంద్రాలలో ఇన్విజిలేటర్లుగా నియమింపబడిన ఉపాధ్యాయులకు ముందస్తుగానే వారు ఏ రోజు ఇన్విజిలేటర్ గా విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ఏ రోజు తమకు ఇన్విజి లేషన్ విధులు లేని రోజు పాఠశాలకు వెళ్లేందుకు వీరికి, పరీక్ష సెంటర్ల నిర్వహణ అధికారికి ముందస్తుగానే ఆయా ఇన్విజి లేషన్ కు సంబంధించి అందజేసిన నియామక పత్రాలలోనే స్పష్టంగా పేర్కొనడం జరిగింది.

# సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ యూనిటీ జాతీయ మహాసభల ను జయప్రదం చేయండి

ప్రజా గొంతుక ఫిబ్రవరి 27 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గద్దం వెంకటేష్

ములకలపల్లి మండల సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మార్చి మూడు నాలుగు ఐదు తేదీలలో జరుగు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ యూనిటీ జాతీయ మహాసభల ను జయప్రదం చేయాలని మంగళవారం నాడు మాదారం గ్రామం నుండి ములకలపల్లి మండల కేంద్రం వరకు మోటారు సైకిల్ ర్యాలీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు నూపా భాస్కర్ మాట్లాడుతూ మార్చి మూడు నాలుగు ఐదు తేదీలలో ఖమ్మంలో జరిగే సీపీఐ యం.యల్ ప్రజాపంథా,పీసీసీ సీపీఐ యం.యల్, సీపీఐ యం.యల్ ఆర్.ఐలు నిర్దిష్ట పరిస్థితులను,నిర్దిష్ట విశ్లేషణను కనుగొనే ప్రయత్నంలో గ్రహించినదేమంటే,ప్రధానమైన విషయాలలో అంగీకారం ఉంటే ద్వితీయ విషయాలలో అభిప్రాయ బేధాలున్నా,పునరేకీకరణ సాధ్యమనే ఏకాభిప్రాయానికి వచ్చాయి.కావున పై మూడు పార్టీలు ఐక్యమై సీపీఐ యం.యల్ మాస్ లైన్ అనే ఒక కొత్త పార్టీగా ఆవిర్భవించింది.మార్చి మూడు నాలుగు ఐదు తేదీ లో ఐక్య పార్టీ యొక్క యూనిటి జాతీయ మహాసభల ను ఖమ్మంలో నిర్వహించడం జరిగింది.భారతదేశాన్ని అనేక సామ్రాజ్యవాద శక్తులచే అణచివేయబడిన మరియు దోపిడీకి గురయిన పెట్టుబడిదారీ పూర్వ అవశేషాలతో కూడిన,వెనుకబడిన పెట్టుబడిదారీ దేశంగా పేర్కొంది.స్వదేశీ మరియు బూర్జువా ఉత్పత్తి విధానంలో పాతుకు పోయిన బడాబూర్జువా వర్గం ద్వారా సామ్రాజ్యవాదులు వారి అణచివేత దోపిడీ విధానాలను కొనసాగిస్తున్నారు.అలాగే బూర్జువాల మనుగడ,అభివృద్ధికి సామ్రాజ్యవాదులతో వారు కలిగివున్న జూనియర్ భాగస్వామ్యం అవసరంగా వుంటుంది.ఇది వారిని మూలధనం,సాంకేతిక మరియు మార్కెట్ల యొక్క కీలకమైన వెసులుబాటుకు సహాయపడుతుంది.అయితే సామ్రాజ్యవాదులతో భాగస్వాములుగా ఉన్న ఈ బూర్జువాలు సాధారణ పరిస్థితుల్లో సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకి లోబడి ఉంటారు.దేశంలో




మతోన్మాదం ను పెంచి పోషిస్తున్న బిజెపి,ఆర్ఎస్ఎస్ విధాలాలను వ్యతిరేకించాలని మనుషులంతా స్వేచ్ఛ సమానత్వంతో జీవించాలని వారు అన్నారు.అట్లాగే ముడు వ తేదీన ఖమ్మం లో వేలాది మందితో బహిరంగ సభ నాలుగు ఐదు వ తేదీలలో జరిగే ప్రతినిధుల సభను జయప్రదం చేయాలని ప్రజలకు ప్రజాస్వామ్య వాదులకు వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కల్లూరి కిషోర్, పోతుగంటి లక్ష్మణ్,మండల నాయకులు తిమ్మంపేట ఎంపీటీసీ నూపా సరోజిని,యర్రగొర్ల రామారావు,నకిరకంటి నాగేశ్వరరావు,వెలకం చలమయ్య,ముఖేష్,ఎర్రయ్య,శివ,రామారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పదవతరగతి ఫలితాల్లో సత్తా చాటాలి

**-బంగారు భవిష్యత్తు కోసం కష్టంతో కాదు ఇష్టంతో చదువుకోవాలి**

**-జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున**

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ(ఫిబ్రవరి 27):

ప్రతి విద్యార్థి కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి ఉజ్వలమైన భవిష్యత్తు కోసం బంగారు బాటలు వేసుకోవాలని జనగామ మునిసిపల్ చైర్పర్సన్ పోకల జమున అన్నారు.పదవ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో మనసున్న మహారాజు విద్యా సంస్థల అధినేత జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వితరణ చేసిన పరీక్షా సామాగ్రిని జిల్లా కేంద్రంలోని పలు పాఠశాలల్లో బిఆర్ఎస్ నాయకులు పల్లా రాజేశ్వరరెడ్డి ఆదేశానుసారం పలు పాఠశాలలలో విద్యార్థులకు పంపిణీ చేశారు.ప్రతి విద్యార్థి తల్లి తండ్రి తమ తమ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకునేందుకు ప్రోత్సహించాలని అన్నారు.చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా ప్రతిక్షణం వారిని గమనిస్తూ ఉండాలని అన్నారు.వార్షిక పరీక్షలు సమీపిస్తున్న సమయంలో విద్యార్థులను టీవీలకు ఫోన్లకు సినిమాలకు విందులకు వినోదాలకు దూరంగా ఉంచాలని సూచించారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వితరణ చేసిన పరీక్షా సామాగ్రిని జనగామ ఏబీవీ హై స్కూల్,జనగామ ప్రిస్టన్ ఇనిస్ట్యూట్ పాఠశాల,జడ్పీహెచ్ఎస్ (బి )జనగామ,ప్రభుత్వ పాఠశాల జనగామ,జెడ్పిఎస్ఎస్ (జి) జనగామ పాఠశాలలలోని 179 మంది విద్యార్థులకు ( పెన్నులు,జామెంట్రీ బాక్స్,పెన్సిల్స్ ఎగ్జామ్ ప్యాడ్స్,హాల్ టికెట్ కవర్స్)పరీక్ష సామాగ్రిని వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ప్రేమలతారెడ్డి,మండల విద్యాశాఖ అధికారి రాజేందర్,బిఆర్ఎస్ నాయకులు,దిశా కమిటీ మెంబర్ రావెల రవి,అనిత,నీల రాంమనోహర్,నాగరాజ్,తిప్పారపు విజయ్,చిరంజీవి,శివ,తదితరులు పాల్గొన్నారు.

జనగామ కు పల్లా ఎమ్మెల్యే కావడం ఒక వరం........

విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ఆలోచించే ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ కు రావడం ఒక వరమని బీఆర్ఎస్ నాయకుడు నీల రామ్ మనోహర్ అన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వం లేకుండా ఎమ్మెల్యేగా గెలిచి వాగ్దానాలు చేసిన ప్రతి పనిని తూచా తప్పకుండా పూర్తిచేసే దమ్మున్న నాయకుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి అని,జనగామ నియోజకవర్గం పేరు చెప్తే చాలు హైదరాబాద్ నీలిమ ఆస్పత్రిలో ఉచిత వైద్యం అందిస్తూ పేద ప్రజల గుండెల్లో నిలిచిన









గొప్ప మనసున్న మహారాజని అన్నారు.వైద్యమే కాకుండా విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం పరీక్షా సామాగ్రిని అందించి,నిరు పేద విద్యార్థుల రేపటి భవిష్యత్తు కోసం తమ విద్యాసంస్థల్లో ఉచిత విద్యను ,విద్యలో ప్రతిభ కనబరిచిన వారికి తమ విద్య సంస్థల్లో రాయితీ అందించేందుకు సిద్ధంగా ఉన్నాడని జనగామ చరిత్రలో ఇప్పటివరకు ఇలాంటి ఎమ్మెల్యేను ఏనాడు చూడలేదని ఇక చూడబోమని అన్నారు.

# హాస్టల్ వర్కర్ల బకాయి వేతనాలను చెల్లించాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. బ్రహ్మాచారి

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: హాస్టల్ వర్కర్ల పెండింగ్ వేతనాలను చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. బ్రహ్మాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వసతి గృహాలలో పనిచేసే డైలీ రోజు వర్కర్లు ఏడు నెలల జీతాలు, అవుట్సోర్సింగ్ వర్కర్ల 18 నెలల జీతాల కోసం ఈనెల 27 నుంచి సిఐటియు ఆధ్వర్యంలో సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీ నగరంలోని కె.రేగుబల్లి ఆశ్రమ పాఠశాల గేటు ముందు సిఐటియు నాయకురాలు కాక సమ్మక్క, ఈశ్వర్, లక్ష్మి, తులసి ఆధ్వర్యంలో హాస్టల్ వర్కర్లు సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. బ్రహ్మాచారి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో హాస్టల్ వర్కర్ల సమస్యలపై ఎమ్మెల్యేలకు, మంత్రులకు అనేకమార్లు వినతిపత్రాలు అందజేసిన ఉపయోగం లేకుండా పోయిందని కొత్తగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వంలో సైతం పలువురు మంత్రులకు అనేకసార్లు వినతి పత్రాలు అందజేశారు అయినప్పటికీ అధికారుల్లో గానీ రాష్ట్ర ప్రభుత్వంలో గాని ఎలాంటి చలనం లేదు అలాగే డైలీ వేజ్ వర్కర్లకు ఏడు నెలల వేతనాలు బకాయి ఉన్నాయి ఈ బకాయి వేతనాల కోసం నేటి నుండి అనగా ఫిబ్రవరి 27వ తేదీ నుంచి ఔట్సోర్సింగ్ వర్కర్లు మరియు డైలీ వేజ్ వర్కర్లు నిరవధిక సమ్మె చేస్తున్నారు ముఖ్యంగా ఔట్సోర్సింగ్ వర్కర్లు సమ్మె చేయడం మూలాన ఇంటర్మీడియట్ డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థులకు వంటలు పూర్తిగా బంద్ అవుతాయి ఇంటర్మీడియట్ విద్యార్థులకు 28వ తేదీ నుండి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి పరీక్షల సమయంలో సమ్మె చేయటానికి కార్మికులు సిద్ధపడ్డ ఐటీడీఏ అధికారులు కానీ రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి గాని వారి సమస్యలపై ఎలాంటి స్పందన లేదని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి పేర్కొన్నారు బకాయి వేతనాలు చెల్లించాలని ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క గారికి నాలుగు సార్లు వింత పత్రం అందజేశామని గుర్తు చేశారు సమ్మె వల్ల తలెత్తే ఇబ్బందులకు రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ అధికారులే బాధ్యత వహించాలని సిఐటియు పేర్కొన్నది మార్చి నెలలోనే పదవ తరగతి విద్యార్థులకు సైతం వార్షిక పరీక్షలు జరగనున్నాయి పరీక్షల సమయంలో సమ్మె చేయటం ఆశ్రమం పాఠశాలలో సైతంవంటలు పూర్తిగా బంద్ అయ్యాయి ఇప్పటికైనా ప్రభుత్వం స్రందుంచాలని వేతనాలు చెల్లించాలని సిఐటియు డిమాండ్ చేసింది.




# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందించుకోవాలి: ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




ప్రజాగొంతుక న్యూస్/ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు : ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందించుకొని, ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

మంగళవారం ఆర్థిక అక్ష రాస్యత వారం 2024లో భాగంగా కలెక్టరేట్ వద్ద 2 కే రన్ ను కలెక్టర్ ప్రారంభించారు.కలెక్టరేట్ కార్యాలయం నుండి 2 కే రన్ బండారుపల్లి గిరిజన భవన్ వరకు అక్కడి నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించటం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 26 నుంచి మార్చి 2 వ తారీకు వరకు ఆర్థిక అక్ష రాస్యత వారాన్ని పాటిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్ డీ ఏం రాజ్ కుమార్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, స్థానిక యువత, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖేలో ఇండియా యూనివర్సిటీ క్రీడలకు సాంకేతిక నిపుణులుగా జనగామ జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయులు




ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

అస్సాం రాష్ట్రంలోని గువాటిలో జరుగుతున్న ఖేలో ఇండియా యూనివర్సిటీ క్రీడలు అథ్లెటిక్స్ విభాగానికి సాంకేతిక నిపుణులుగా వంచా చంద్రశేఖర్ రెడ్డి మరియు ఆవుల అశోక్ ఎంపికయ్యి సేవలందిస్తున్నారు.ప్రతిష్టాత్మకమైన ఖేలో ఇండియా యూనివర్సిటీ క్రీడలకు వీరు ఎంపికైనందుకు జనగామ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పెద్ది వెంకటనారాయణ గౌడ్ మరియు గంగిశెట్టి మనోజ్ కుమార్, తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు గోర్సింగ్,హనుమంతరావు,కిరణ్, సుధారాణి,ప్రవీణ్,రంజిత్,సురేష్ గజల్ రాజు,సంగీత మాధురి, మాధవి,వీర్యా నాయక్,పాండ్యా తదితరులు అభినందనలు తెలియజేశారు

# మాదిగల జోడో యాత్రను జయప్రదం చేయండి



మాదిగ జే.ఏ.సి.యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు నక్క మహేష్ నల్లగొండ కేంద్రంలోని మంగళవారం రోజు జరిగినా మాదిగ జే.ఏ.సి. ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాదిగ జే.ఏ.సి. యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు నక్క మహేష్ మాట్లాడుతూ,యస్.సి.ల వర్గీకరణలో మాదిగలకు 12% రిజర్వేషన్ వాట సాధనకై తెలంగాణ రాష్ట్ర సాధకులు,ఉస్మానియా విద్యార్థి ఉద్యమ జే.ఏ.సి. చైర్మన్, రాష్ట్ర తొలి యస్.సి. కార్పొరేషన్ చైర్మన్, మాదిగ జే.ఏ.సి.వ్యవస్థాపకులు డా.పిడమర్తి.రవి నాయకత్వంలో యస్.సి. వర్గీకరణ సాధనలో జనాభా దామాషా ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద కులం అయిన మాదిగలకు 12% రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మాదిగల ఆవశ్యకతను తెలియజేస్తూ ఈ నెల 21 నుంచి మాదిగలకు 12% రిజర్వేషన్ సాధన కోసం ఏకైక లక్ష్యంతో "మాదిగల జోడో యాత్రను" హైదరాబాద్,అమీర్ పేట్, హరిజన బస్తీ నుంచి ప్రారంభించినారు.ఈ మాదగ జోడో యాత్ర ఈ నెల ఫిబ్రవరి 28వ తారీకున ఉదయం 10 గంటలకు నల్లగొండ చేరుకుంటుంది కావున మాదిగ జేఏసీ నాయకులు, విద్యార్థులు మరియు యువకులు పాల్గొనీ విజయవంతం చేయాలని కోరుతున్నారు.

## ఆడపిల్లల అక్రమ రవాణ పట్ల జాగ్రత్తలు అవసరం





**– జిల్లా సంక్షేమ అధికారిణి లక్ష్మీబాయి**

ప్రజా గొంతుక ప్రతినిధి/వనపర్తి:

జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హై స్కూల్ నందు జిల్లా బాలల సంరక్షణ శాఖ,చైల్డ్ హెల్ప్ లైన్ 1098 అధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమం

ముఖ్య అతిథులుగా జిల్లా సంక్షేమ అధికారిణి లక్ష్మీబాయి మాట్లాడుతూ 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న అమ్మాయి,21 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న అబ్బాయి వివాహన్ని బాల్యవివాహంగా చెప్పవచ్చున్నారు.బాల్య వివాహం చేసిన వారిపై ప్రోత్సహించిన వారిపై చట్ట ప్రకారం శిక్షర్హులు అవుతారు.చిన్నతనంలో పెండ్లి అయిన ఆడపిల్ల చదువు మానేసి ఎలాంటి సంపదన లేకుండా అత్తవారింట్లో నడుచుకునే విధానం తెలియక బాల్య వివాహం కారణం చేత చిన్న వయసులో గర్భం దాల్చి తల్లి కావడం తద్వారా ఎదురయ్యే అనేక సమస్యలకు చిన్నతనంలో వివాహం చేయడం కారణం అవుతుంది.కావున ప్రతి ఒక్కరు బాల్య వివాహాల నియంత్రణకు కృషి చేయాలని కోరారు.అదే విధంగా బాల్యంలో ఎదురయ్యే సమస్యలకు చైల్డ్ హెల్ప్ లైన్ మీకు సహాయం చేస్తుందని అవసరమైన ప్రతి ఒక్కరు1098 ఉచిత ఫోన్ నెంబర్ కు సమచారం తెలిపి సహాయం పొందాలని తెలిపారు.ఆడపిల్లలకు ఇబ్బందులు చేసే వారి పట్ల చట్టాలు కఠినంగా ఉన్నాయని అందుకు కారణం అయిన వారికి కఠిన శిక్షలు అమలు అవుతాయని అలాంటి వారిని సమాజం కూడా అసహ్యించుకుంటుందని చెప్పారు.కిషోర బాలికలు పౌష్టిక ఆహారం తీసుకోవాలని అందుకు అంగన్వాడి సెంటర్లలో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.ఆడపిల్లల అక్రమ రవాణ పట్ల జాగ్రత్తలు అవసరం అని తెలియని వారితో సన్నిహితం మంచిది కాదు అని తెలిపారు.తల్లిదండ్రులకు చదువుకునే పాఠశాలకు ఇబ్బంది కలిగించే పనులు చేయకుండా ఉన్నత లక్ష్యం ఏర్పాటు చేసుకొని ఆ దిశగా అడుగులు వేయాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో

డిసిపిఓ రాంబాబు, చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ రాజేష్ కుమార్,పాఠశాల ప్రిన్సిపాల్ ముబీన్,చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్ వైజర్ అశోక్ కుమార్,చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్స్ రవి రాజ్,బాలరాజు,విద్యార్థిని,విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో అన్నదానం



ప్రజా గొంతుక గద్వాల టౌన్:

. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జి.అర్చన జన్మదినం సందర్భంగా వారి తల్లిదండ్రులు జి. త్రివేణి పరుష రాముడు అన్నదానం చేశారు. శివ నాగరాజు సంధ్య ల వివాహ వార్షికోత్సవ సందర్భంగా అన్నదానం చేశారు. ఈ అన్నదానం నది అగ్రహారం శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. దాదాపు 200 మందికి అన్నదానం చేశారు .ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే వారు ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే పేద ప్రజలు ,వారికి సహాయకులుగా వచ్చేవారికి ఈ అన్నదాన కార్యక్రమం ఎంతోమందికి ఉపయోగపడుతుందని శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం అన్నదాన ట్రస్టు నిర్వాహకులు మరిడి శ్రీకాంత్, బాలాజీ, వెంకటరమణ లు తెలిపారు. వివిధ సందర్భాలను పురస్కరించుకొని అన్నదానం చేయాలనుకున్న దాతలు తమను సంప్రదిస్తే వారికి నది అగ్రహారం శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి అన్నదాన ట్రస్ట్ తరఫున తగు సహకారం అందజేస్తామని వారు తెలియజేశారు. నిర్వాహకులు మరిడి శ్రీకాంత్ మాట్లాడుతూ అన్నిదానాలలో కెల్లా అన్నదానం మిన్న అని ఆకలితో ఉన్న 200 మందికి ఈరోజు ఆకలిని తీర్చిన దాతలు వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ఎల్లవేళలా అనుగ్రహించాలని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఒకరోజు అన్నదానం కోసం ముందుకు వచ్చే దాత 3116 రూపాయలు చెల్లిస్తే ఆ దాత పేరుపై ఒకరోజు అన్నదానం చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెసుతోనే సాధ్యం



**చేవెళ్ల సభకు భారీగా తరలిన కాంగ్రెస్ నాయకులు**
**డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి**

**కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు చేవెళ్లలో నిర్వహించే ప్రియాంక గాంధీ భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో బయలుదేరారు. ఈ సందర్భంగా డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, బ్లాక్ బి అధ్యక్షులు భరత్ కుమార్, బచ్చిరెడ్డి మాజీ వార్డు మెంబర్ మోత్కూర్ వెంకటేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కడుమూరి రాంరెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేస్తుందని అన్నారు.మహిళలకు గృహ జ్యోతి పథకం కింద 500 కే గ్యాస్ సిలిండర్, నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ముఖ్య నాయకులు ప్రియాంక గాంధీ చేతుల మీదుగా ఈ పథకాలను ప్రారంభించడం గొప్ప విషయమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,తదితరులు ఉన్నారు.

# హాస్టల్ వర్కర్ల బకాయి వేతనాలను చెల్లించాలి

**సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. బ్రహ్మాచారి**

**ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:**

హాస్టల్ వర్కర్ల పెండింగ్ వేతనాలను చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. బ్రహ్మాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వసతి గృహాలలో పనిచేసే డైలీ రోజు వర్కర్లు ఏడు నెలల జీతాలు, అవుట్సోర్సింగ్ వర్కర్ల 18 నెలల జీతాల కోసం ఈనెల 27 నుంచి సిఐటియు ఆధ్వర్యంలో సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీ నగరంలోని కె.రేగుబల్లి ఆశ్రమ పాఠశాల గేటు ముందు సిఐటియు నాయకురాలు కాక సమ్మక్క, ఈశ్వర్, లక్ష్మి, తులసి ఆధ్వర్యంలో హాస్టల్ వర్కర్లు సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. బ్రహ్మాచారి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో హాస్టల్ వర్కర్ల సమస్యలపై ఎమ్మెల్యేలకు, మంత్రులకు అనేకమార్లు వినతిపత్రాలు అందజేసిన ఉపయోగం లేకుండా పోయిందని కొత్తగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వంలో సైతం పలువురు మంత్రులకు అనేకసార్లు వినతి పత్రాలు అందజేశారు అయినప్పటికీ అధికారుల్లో గానీ రాష్ట్ర ప్రభుత్వంలో గాని ఎలాంటి చలనం లేదు అలాగే డైలీ వేజ్ వర్కర్లకు ఏడు నెలల వేతనాలు బకాయి ఉన్నాయి ఈ బకాయి వేతనాల కోసం నేటి నుండి అనగా ఫిబ్రవరి 27వ తేదీ నుంచి ఔట్సోర్సింగ్ వర్కర్లు మరియు డైలీ వేజ్ వర్కర్లు నిరవధిక సమ్మె చేస్తున్నారు ముఖ్యంగా ఔట్సోర్సింగ్ వర్కర్లు సమ్మె చేయడం మూలాన ఇంటర్మీడియట్ డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థులకు వంటలు పూర్తిగా బంద్ అవుతాయి ఇంటర్మీడియట్ విద్యార్థులకు 28వ తేదీ నుండి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి పరీక్షల సమయంలో సమ్మె చేయటానికి కార్మికులు సిద్ధపడ్డ




ఐటీడీఏ అధికారులు కానీ రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి గాని వారి సమస్యలపై ఎలాంటి స్పందన లేదని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి పేర్కొన్నారు బకాయి వేతనాలు చెల్లించాలని ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క గారికి నాలుగు సార్లు వింత పత్రం అందజేశామని గుర్తు చేశారు సమ్మె వల్ల తలెత్తే ఇబ్బందులకు రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ అధికారులే బాధ్యత వహించాలని సిఐటియు పేర్కొన్నది మార్చి నెలలోనే పదవ తరగతి విద్యార్థులకు సైతం వార్షిక పరీక్షలు జరగనున్నాయి పరీక్షల సమయంలో సమ్మె చేయటం ఆశ్రమం పాఠశాలలో సైతంవంటలు పూర్తిగా బంద్ అయ్యాయి ఇప్పటికైనా ప్రభుత్వం స్రందుంచాలని వేతనాలు చెల్లించాలని సిఐటియు డిమాండ్ చేసింది.

# పల్స్ పోలియో అవగాహన కార్యక్రమం..

**వంద శాతం పల్స్ పోలియో చుక్కలు వేయాలి – డాక్టర్ రాము**
**ప్రజా గొంతుక న్యూస్/ ఫిబ్రవరి 27/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

( కొత్తగూడెం) మున్సిపాలిటీ పరిధిలోని రామవారం 14 నెంబర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు డాక్టర్ ఈ. రాము ఆధ్వర్యంలో పల్స్ పోలియో పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాము మాట్లాడుతూ జిల్లా అధికారులు, కలెక్టర్ ప్రియాంక అల మరియు జిల్లా వైద్యాధికారిని జేవియల్ శిరీష ఆదేశాల మేరకు 2024 మార్చి 3 ఆదివారం నేషనల్ ఇమ్యూనైజేషన్ డే సందర్భంగా మూడు రోజుల పాటు పల్స్ పోలియో కార్యక్రమాన్ని రామవరం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలో నిర్వహించనున్నట్టు తెలియజేశారు. యు పి హెచ్ సి పరిధిలో పంజాబ్ గడ్డ చిట్టి రామవరం, చమన్ బస్తి, నాగయ్య గడ్డ, 14 నెంబర్, ఏడవ నెంబర్ బజార్ ,మజీద్ ,మార్కెట్ ఏరియా, నెహ్రూ బస్తి, ఎస్సీబీ నగర్, సి అర్ పి క్యాంప్, వనం దాసు గడ్డ, చెమాన్ ఏరియాలలో పల్స్ పోలియో చుక్కలు వెయ్యాలని, పల్స్ పోలియోపై ప్రజలకు అవగాహన కల్పించడం కొరకు ఆశా వర్కర్లు, అంగన్వాడీలు మరియు ఆరోగ్య సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఐదేళ్ల లోపు చిన్నారులు అందరికీ వంద శాతం పల్స్ పోలియో చుక్కలు వేయాలని, మూడు రోజులు కార్యక్రమాలు నిర్వహిస్తామని ఏదైనా కారణం చేత పల్స్ పోలియో చుక్కలు వేయని మిగిలిన చిన్నారులకు 4,5 తేదీల్లో ఇంటింటికి తిరిగి వ్యాక్సినేషన్ ప్రక్రియను పూర్తి చేస్తాము అప్పుడే పుట్టిన శిశువు నుండి 5 సంవత్సరాల పిల్లల వరకు ప్రతి ఒక్కరికి రెండు చుక్కల పోలియో మందు వేయాలన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో




ఆరోగ్య కార్యకర్తలు అంగన్వాడీ సిబ్బంది వాలంటీర్లు పాల్గొంటారని పల్స్ పోలియోపై అవగాహన కొరకు విస్తృతంగా ప్రచారం చేసే విధంగా చర్యలు చేపడుతున్నామని, వంద శాతం పల్స్ పోలియో చుక్కలు వేసే విధంగా చర్యలు చేపడుతున్నామని.అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్లు,పల్స్ పోలియో పై తల్లిదండ్రులకు అవగాహన పెంచాలని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పల్స్ పోలియోను విజయవంతం చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఏ డబ్ల్యు డబ్ల్యు టీచర్లు, ఆశ వర్కర్లు, అంగన్వాడీలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

### గృహ జ్యోతి,మహాలక్ష్మి గ్యారెంటీల అమలు పై

# హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేష్

ప్రజా గొంతుక ఫిబ్రవరి 27 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్ ములకలపల్లి మండలం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురభి రాజేష్ గృహ జ్యోతి,మహాలక్ష్మి అమలుపై హర్షం వ్యక్తం చేస్తూ పత్రిక ప్రకటన చేయడం జరిగింది.హైదరాబాద్ డా బి ఆర్ అంబేద్కర్ సచివాలయం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరు గ్యారెంటీల లో భాగంగా గృహ జ్యోతి,మహాలక్ష్మి పథకం ద్వారా అయిదు వందల రూపాయలు గ్యాస్ సిలిండర్ పథకాలను ప్రారంభించడం పై హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సురభి రాజేష్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆరోగ్య శ్రీ పది లక్షల రూపాయలు పెంపు అమలు చేసిందని మంగళవారం మరో రెండు గ్యారెంటీలైన గృహ జ్యోతి పథకం ద్వారా రెండువందల యూనిట్ల విద్యుత్ ఉచితంగా గృహ అవసరాలకు,మహాలక్ష్మి పథకం లో భాగంగా అయిదు వదల రూపాయల కు గ్యాస్ సిలిండర్ పథకం అములు ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలియజేశారని అన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేనప్పటికీ ఇచ్చిన హామి నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు.రానున్న పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్



పార్టీ కి అండగా నిలవాలని ఆయన కోరారు.

# నిధానాపురం సిరిపురం గ్రామాలలో సీసీ రోడ్లకు శంకుస్థాపన

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు మధిర మండలం నిధానపురం సిరిపురం గ్రామాలలో మధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రివర్యులు గౌరవ మల్లు భట్టి విక్రమార్క ద్వారా మంజూరైన మండల ప్రజా పరిషత్ నిధులతో.సిరిపురం గ్రామంలో సిసి రోడ్లకు శంకుస్థాపన చేయటం జరిగింది. అలాగే నిదానపురం గ్రామంలో నిధులతో రోడ్డు శంకుస్థాపన కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ ఎంపిపి మొండెం లలిత ఎంపీడీఓ, సిరిపురం గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు మధిర మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి వేమి రెడ్డి రెడ్డి లక్ష్మారెడ్డి స్థానిక ఎంపీటీసీ నంద్రు కుమారి మండల కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ నిదానపురం గ్రామ శాఖ అధ్యక్షుడు కొండ వీరారెడ్డి షేక్ జాకీర్ హుస్సేన్ అమరవాది సత్యనారాయణ రెడ్డి వెంపటి రమేష్ బాధ కోటిరెడ్డి రాధాకృష్ణారెడ్డి గుండా లక్ష్మి బాధా పద్మ దేవరాజు వెంకటరత్నం ఇర్మియ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వనమా పిచ్చయ్య, కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, చీరాల వెంకటేశ్వరరావు గ్రామ సెక్రెటరీ శ్రీను సిరియాల వెంకటేశ్వర్లు, కనకపుడి పెద్ద బుచ్చయ్య మరియు కంభంపాటి సునందరావు, కంటిపూడి పున్నయ్య, మన్నేపల్లి





గురునాథం, మన్నేపల్లి వెంకన్న , నంద్రు విజయరావు, కనకపుడి బార్ వెంకటేశ్వర్లు, రాయపూడి ప్రసాద్, నల్లమల్ల శ్రీను, గ్రామ పెద్దలు కొబ్బరికాయ కొట్టి రోడ్ల పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు అద్దంకి రవికుమార్ కర్నాటి రామారావు, నిడమనూరి వంశీకృష్ణ, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కనకపుడి గోపాల్ వెల్లంకి సుధాకర్, నంద్రు జగన్, బలవంతపు రాజేష్, జైపాల్, మల్లయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

# అహంకారి అరవింద్ ఒళ్ళు దగ్గర పెట్టుకో

**సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు హెచ్చరిక**

**ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల :**

నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అరవింద్ ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు ఈరోజు పత్రిక విలేకరులతో మాట్లాడుతూ 2019 సంవత్సరంలో తనను పార్లమెంటు సభ్యునిగా గెలిపిస్తే నిజామాబాదుకు పసుపు బోర్డు తీసుకొస్తానని హామీ ఇచ్చారని అలాగే మూసివేసిన చక్కర ఫ్యాక్టరీలను తెరిపిస్తామని హామీ ఇచ్చారని ఒకవేళ ప్రభుత్వం గనుక తెరిపించకపోతే తాను తన సొంత నిధులతో ఇక్కడ ఫ్యాక్టరీ నిర్మిస్తానని ఆరోజు బాండ్ పేపర్ రాసి ఇచ్చారని అన్నారు నేటి వరకు కూడా షుగర్ ఫ్యాక్టరీలు తెరిపించలేదని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ కోసం కమిటీలు వేసి కార్యాచరణతో ముందుకు వస్తూ ఉంటే ఓర్వలేక విమర్శలు చేస్తున్నాడని కృష్ణారావు అన్నారు గొప్పలు చెప్పుకునే అరవింద్ నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ముత్యంపేటబోధన్ చక్కర ఫ్యాక్టరీలు ఉన్నాయని వీటిని ఎందుకు తెరిపించలేకపోతున్నావో ప్రజలకు జవాబు చెప్పాలని అన్నారు తాను ఎలాంటి హామీలు ఇవ్వకుండానే ఎలాంటి బాండ్ పేపర్ రాసి ఇవ్వకుండానే ఎన్నికల్లో గెలిచాను అని చెప్పే ధైర్యం ఉందా అని కృష్ణారావు నిలదీశారు నిజామాబాద్ పార్లమెంటు పరిధిలో కేవలం ఉపన్యాసాలకు ఇతర పార్టీ ల నాయకులను కించపరచడానికి మాత్రం పనికి వస్తాడు అని అన్నారు తన పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని రెండు ఫ్యాక్టరీలని ఎందుకు తెరిపించలేకపోయాడని జువ్వాడి కృష్ణారావు సూటిగా ప్రశ్నించారు అలాగే పసుపు బోర్డు ఇస్తున్నట్టు గత శాసనసభ ఎన్నికల్లో ప్రధానమంత్రి తో అబద్ధపు ప్రచారం చేయించాడని అన్నారు ఇప్పటికీ పసుపు బోర్డు కు సంబంధించిన కార్యాలయం బోర్డు ఎక్కడుందో అరవింద్ చూపించగలడా అని జువ్వాడీకృష్ణారావు సవాల్ చేశారు కాంగ్రెస్ పార్టీలోనే పుట్టి కాంగ్రెస్ పార్టీలో పెరిగి కాంగ్రెస్ పార్టీ నే కించపరుస్తున్నాడని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కూడా విమర్శిస్తున్నాడని బిజెపి ఎంఐఎం మీరు ముగ్గురిదీ కలిసి ఒకే అజెండా అని దేశంలో జరిగిన అన్ని ఎన్నికల్లో కూడా ఎంఐఎం బిజెపి యొక్క అరహస్య మిత్రులతో బయటపడ్డదని ఇద్దరూ ఇద్దరే అని రెండు పార్టీలు ఎదుర్కొంటున్నారని అన్నారు దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 60 రూపాయలుగా ఉన్న పెట్రోల్ డీజిల్ ధరలు ఈరోజు 120 రూపాయలు చేశారు మెజారిటీ హిందువుల నుంచి ఈ పెట్రోలు ఇతరత్రా పెంచిన ధర భారాన్ని హిందువులు కూడా భరిస్తున్నారని విషయం తెలవదా ఈ రకంగా మతాన్ని వాడుకుంటూ ఎన్నికల్లో గెలుపొందడం తప్ప అభివృద్ధి అనేది భారతీయ జనతా పార్టీపాలనలో లో అని అన్నారు మీ పార్టీకి చెందినటువంటి పార్లమెంట్ సభ్యుడు సుబ్రమణ్య స్వామి నరేంద్ర మోడీని అలాగే ఎక్కడైనా ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే వారి గొంతు నొక్కుతున్నారని బిజెపి అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క బాంబు దాడులు జరగలేదని అరవింద్ అంటున్నాడని అయితే పుల్వామా దాడి ఘటన ఏవిధంగా జరిగిందని పుల్వామా దాడి ఘటన బాధ్యులు ఎవరో అప్పుడు జమ్మూ కాశ్మీర్ గవర్నర్గా ఉన్నటువంటిమీ పార్టీకి చెందిన సత్పాల్ మాలిక్ ప్రజలకు వివరించారని అలాంటి సత్పాల్ మాలిక్ ఇంటిపై కూడా ఈరోజు ఈడి దాడులు జరుగుతున్నాయని వాపోయారు



గత శాసనసభ ఎన్నికల్లో ఓడిపోయిన అరవింద్ నేటి వరకు కూడా నియోజకవర్గంలో పర్యటించలేదని అన్నారు జగిత్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా పని చేసినటువంటి వ్యక్తి మరణిస్తే ఆ వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించని పార్లమెంటు సభ్యుడుగా రికార్డులకు ఎక్కాడని అన్నారు నీ అహంకారం చూసి నీవు ప్రజలకు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు కలగజేస్తున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మీ పార్టీ కార్యకర్తలే నీకు టికెట్ ఇవ్వవద్దు అని డిమాండ్ చేస్తున్నారని హైదరాబాద్ పార్టీ కార్యాలయం ముందు పెట్రోల్ పోసుకొని నీకు టికెట్ ఇవ్వద్దని నిరసన తెలిపారని ఇంతకంటే అవమానం ఇంకే ఉంటుంది అరవింద్ కానీ నవ్విపోదురు నాకేంటి సిగ్గు అన్న చందంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారి తమ్ముడు నీ పైన పాంప్లెట్స్ పంపిణీ చేస్తున్నాడని ఒక నీచమైన ఆరోపణ చేస్తున్నావని ముందు నీ కార్యకర్తల గురించి ఆలోచించుకోమని నీ కార్యకర్తలని పట్టించుకోకపోవడం వలన నీకు ఈ దౌర్భాగ్య పరిస్థితి వచ్చిందని జువ్వాడి కృష్ణారావు ఎత్తిపొడిచారు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఆలోచించుకోవాలని ఆ పార్టీ జిల్లా శాఖ అధ్యక్షుడు మరణించిన స్థానిక ఎంపీ అయి ఉండి ఆ కుటుంబాన్ని ఆదుకోలేదని కనీసం పరామర్శించలేదని ఇక సామాన్య కార్యకర్త విషయంలో అరవిందు ఏవిధంగా ఉంటాడో ఇప్పటికే బయటపడిందని ఇప్పుడు ఆ పార్టీ కార్యకర్తలు విషయమై ఆలోచించుకోవాలని రానున్న ఎన్నికల్లో ధర్మపురి అరవింద్ ను తుక్కుతుక్కుగా ఓడించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కృష్ణారావు కోరారు

## విద్యార్థులకు ఉచితంగా కళ్లద్దాల పంపిణీ




ప్రజా గొంతుక// ప్రతినిధి// మహేశ్వరం

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్నటువంటి మెడల్ స్కూల్ జనవరి 30వ తేదీ రోజున ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్ హైదరాబాద్ యజమాన్యం విజన్ భారత్ యూకే యజమాన్యం సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి పరీక్షలలో కళ్లద్దాల అవసరం ఉన్న విద్యార్థులకు ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు ప్రిన్సిపాల్ ధనుంజయ మాట్లాడుతూ విద్యార్థులు మంచి పౌష్టికాహారం తీసుకోవడం,ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవడం వలన అనారోగ్యం సమస్యలు రాకుండా చూసుకోవడంతో పాటు చదువులో రాణించగలరని తెలిపారు సామాజిక సేవా దృక్పథం కలిగి విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ చేసిన ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమానికి జాకిన్ మరియు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## పాముకుంటలో గట్టగల్ల ఎల్లయ్య వర్ధంతి వేడుకలు



రాజాపేట, ఫిబ్రవరి 27 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి:

రాజాపేట మండలం పాముకుంట గ్రామంలో గట్టగల్ల ఎల్లయ్య 19వ, వర్ధంతి మంగళవారం నిర్వహించారు. ఈ వర్ధంతిలో మండల పార్టీ కార్యదర్శి చిగుళ్ల లింగం, మూల పోశయ్య, జంగా అంజయ్య, రచ్చ నరసింహులు, సొంత సారపు లక్ష్మం పతి బాబూరావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య పాల్గొని జెండా ఆవిష్కరించి ఎల్లయ్య గురించి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికై రాజపేట మండల కార్యదర్శిగా పనిచేస్తూ రాజపేట మండలంలో గల బంజరాయ భూములను పోరంబోకు భూములను పేదలకు పట్టాలు ఇవ్వాలని పేదలకు ఇల్లు నిర్మించాలని అన్ని సౌకర్యాలు కల్పించాలని ఉద్యమాల ద్వారా ప్రభుత్వానికి తెలియపరుస్తూ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం తోటి రోడ్లు వేయించడం జరిగిందన్నారు. పేదలకు భూములు పంపకం జరిగింది. ఎన్నో పేదలకు సంక్షేమ పథకాలను అందించిన గట్టగల ఎల్లయ్య అని అన్నారు. అలాగే మండల పార్టీ కార్యదర్శి సిగుల లింగ మాట్లాడుతూ రాజకీయ గురువుగా ఒక అన్నగా పార్టి సిద్ధాంతాలు నేర్పుతూ ప్రేరణతో పార్టీలో చేరడం జరిగిందన్నారు. రాజపేట మండలంలో ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి తన వంతుగా కృషి చేస్తున్నానని నిజమైన నివాళులు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

## మధ్యాహ్న భోజన కార్యక్రమంలో మాజీ సర్పంచ్

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో మాజీ సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఈరోజు మధ్యాహ్నం భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం విద్యార్థులతో మాట్లాడడం జరిగింది విద్యార్థులకు ఉన్న సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది.

## పేదింటి కలలు ఇందిరమ్మ రాజ్యం తోనే సాధ్యం



**ఆరోగ్యారంటీలలో మరో రెండు గారెంటీలు ప్రారంభించడం సంతోషకరంగా ఉంది**

ప్రజాగొంతుక //ప్రతినిధి// మహేశ్వరం

రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో జరిగిన బహిరంగ సభకు మహేశ్వరం మండలం అమీర్పేట గ్రామం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమానులు తరలి వెళ్లడం జరిగింది

ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాదయ్య,కేజే ప్రసాద్,ఎండి షఫీ,ఎన్ బాలరాజ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు, నవీన్ కుమార్ సోషల్ మీడియా ఇంచార్జ్ ఏ రాజేందర్ గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొనడం జరిగింది

## పేదింటి కలలు ఇందిరమ్మ రాజ్యం తోనే సాధ్యం

**ఆరోగ్యారంటీలలో మరో రెండు గారెంటీలు ప్రారంభించడం సంతోషకరంగా ఉంది**



ప్రజాగొంతుక //ప్రతినిధి// మహేశ్వరం

రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో జరిగిన బహిరంగ సభకు మహేశ్వరం మండలం అమీర్పేట గ్రామం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమానులు తరలి వెళ్లడం జరిగింది

ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాదయ్య,కేజే ప్రసాద్,ఎండి షఫీ,ఎన్ బాలరాజ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు, నవీన్ కుమార్ సోషల్ మీడియా ఇంచార్జ్ ఏ రాజేందర్ గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొనడం జరిగింది


## రాకొండ గ్రామంలో అధ్వానంగా మారుతున్న పారిశుద్ధ్య పనులు



ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

గ్రామాలలో ప్రత్యేక పాలన కొనసాగుతున్న పారిశుద్యం పనులు అస్తవ్యస్తంగా కొనసాగుతుంది. వీధుల్లో ఎక్కడి చెత్త అక్కడే ఉండడంతో పాటు నాళాలలను పరిశుభ్రం చేయలేని దుస్థితి నెలకొంటుంది. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామంలో పారిశుద్య పనులు అద్వానంగా తయారయ్యాయి. వీధులు ఎక్కడి చెత్త అక్కడే ఉండడంతో పాటు మూళ్ల కంచెలు, నాళాలు అపరిశుభ్రతగా మారడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. ఎప్పుడు ఎలాంటి రోగాలకు గురవుతామోనని ఆదేవన చెందుతున్నారు. పర్యావేక్షించాల్సిన పంచాయతీ కార్యదర్శి అటు వైపు కన్నెత్తి చూడడం లేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో అపరిశుభ్రత నెలకొల్పి దోమలు ప్రబలుతున్నాయని వాపోతున్నారు. అటు ప్రత్యేక అధికారులు సైతం గ్రామానికి రావడం లేదని మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు తమ గ్రామాన్ని సందర్శించి వెంటనే అపరిశుభ్రంగా ఉన్న వీధులను పరిశు భ్రత పరిచేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆకట్టుకున్న విద్యార్థుల సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శన




**మహేశ్వరం మెడల్ స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ప్రదర్శన చేసిన విద్యార్థులు**

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో మెడల్ స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం ఫిబ్రవరి 28 పురస్కరించుకొని ఫిబ్రవరి 27వ తేదీ మంగళవారం రోజున విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను,శాస్త్రీయ దృక్పథాన్ని వెలికి తీసి ప్రోత్సహించే ఉద్దేశంతో మహేశ్వరం మెడల్ స్కూల్ ఇండియా లీటరరసి ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు ఆరవ తరగతి నుంచి పదవ తరగతి చదువుతున్న స్వయంగా తయారుచేసిన ప్రాజెక్టు మెడల్స్ ఆకట్టుకునేలా ఉండడంతో పాటు పిల్లలు వాటి గురించి వివరించిన విధానం అద్భుతంగా ఉందని సైన్స్ ఫెయిర్ సందర్శించిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు నాయకులు ఈ కార్యక్రమంలో నిర్వహించిన ఉపాధ్యాయులను మరియు పాల్గొన్న విద్యార్థులను అభినందించారు

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ధనుంజయ,ఇండియా లిటరసీ ప్రాజెక్టు మేనేజర్ కర్ణాకర్,రంజిత్ మెడల్ స్కూల్ సైన్స్ ఉపాధ్యాయులు,రెహనా,మాధవి,ఉష ,శిల్ప ,మరియు



## మాదిగ లపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం





- ఎం. ఎస్. పి.జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ...
- ఎం. ఎస్. పి.జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ...

రాజాపేట ఫిబ్రవరి 27 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి:

మండలం కాల్వపల్లి గ్రామం లో నియోజకవర్గ కాంగ్రెస్ యువజన నాయకుడు ఇంజ నరేష్ పై ఇతర సామాజిక వర్గానికి చెందిన వారు రాజకీయంగా ఎదుగుతున్న అంశం పై ఓర్వలేక అక్కసుతో చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ దాడికి గురైన ఇంజ నరేష్ ఇంటి వద్ద దండోరా బృందం మంగళవారం పరామర్శించారు. రాజపేట మండల పోలీస్ స్టేషన్ లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దాడి చేసిన వ్యక్తులపై అట్రాసిటి చట్టం క్రింద కఠిన చర్యలు తీసుకోవాలని లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఎం. ఆర్. పి. ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అన్న పిలుపు మేరకు ఆందోళన చెపడుతామని, దళితుల పై దాడి చేస్తే దండోరా చూస్తూ ఊరుకోదని దళితుల చిన్న చూపు చుసే వ్యక్తుల గుండెల్లో గుబులు రేపుతామని ఏ పార్టీలో ఉన్న జాతీ పరంగా ఐక్యంగా సాగుతామని మాదిగ జాతీ బిడ్డ లకు ఏ చిన్న ఆపద వచ్చిన దండోరా నిత్యం తోడు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, జిల్లా నాయకుడుదండోరా మండల ఇంచార్జీ ఎర్రగుంట ప్రభాకర్ మాదిగ, జిల్లా నాయకులు భూడిద జానీ మాదిగ,ఎం.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల బాలరాజు మాదిగ,ఎం.ఈ.ఎఫ్ రాజాపేట మండల కన్వీనర్ ఇంజా మహేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులురామగళ్ల శ్రీనివాస్ మాదిగ,పెద్దోళ్ల ప్రభాకర్ మాదిగ,కోయ బాలరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మాతా శిశు ఆరోగ్య కిట్టును అందజేసిన సిహెచ్ఓ చంద్రప్రకాష్



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో

మాత శిశు ఆరోగ్యమే ప్రభుత్వ ఆసుపత్రి ధ్యేయమని ప్రభుత్వ ఆసుపత్రి సిహెచ్ఓ చంద్ర ప్రకాష్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉదయం 10:28 నిమిషాలకు డెలివరీ అయిన మందిపాల్ గ్రామానికి చెందిన శిరీష కు ఎం.సి.హెచ్(మెటర్నల్ చైల్డ్ హెల్త్) మాతా శిశు ఆరోగ్య కిట్ ను ప్రభుత్వ ఆసుపత్రి సిహెచ్ఓ చంద్ర ప్రకాష్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ మౌనిక, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

## బీఆర్ఎస్ పార్టీని నామరూపాలు లేకుండా చేస్తాం.. మాజీ ఎమ్మెల్యే



**బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి భారీ వలసలు..**

**మనోహరాబాద్ 27ఫిబ్రవరి(ప్రజా గొంతుక)**

బీఆర్ఎస్ పార్టీని నామరూపాలు లేకుండా చేస్తామని మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు.మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వారితో పాటు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తూంకుంట నర్సారెడ్డి,రాష్ట్ర నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డిలు హాజరయ్యారు.వారి ఆధ్వర్యంలో ఉమ్మడి మండల సొసైటీ అధ్యక్షుడు మెట్టు బాలకృష్ణారెడ్డి,సొసైటీ డైరెక్టర్ జావిద్ పాషా,మాజీ ఉపసర్పంచ్లు శ్రీహరి గౌడ్,నవీన్,వెంకటేష్,మాజీ ఎంపీటీసీ ర్యాకల కృష్ణగౌడ్,గౌడ సంఘం అధ్యక్షుడు గణేష్ గౌడ్,ముఖ్య నాయకులు లక్ష్మారెడ్డి,నవీన్ రెడ్డి,పలువురు సొసైటీ డైరెక్టర్లతో పాటు,మండలంలోని వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరగా,వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో బీఆర్ఎస్ పార్టీ రూపురేఖలు లేకుండా చేస్తామని వారన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి,నాయకులు,శ్రీనివాస్ గౌడ్,నర్సింగరావు,నాగరాజు గౌడ్,ధర్మేందర్,శోభన్ రాజు,సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో చైర్మన్ గా ఆళ్ల సుమన్ రెడ్డి...




**-వైస్ చైర్మన్ గా తాళ్లపల్లి సదయ్య**

**ప్రజా గొంతుక ఓదెల :**

ఓదెల మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా పొత్కపల్లి గ్రామానికి చెందిన ఆళ్ల సుమన్ రెడ్డి వైస్ చైర్మన్ గా కనగర్తి గ్రామానికి చెందిన తాళ్లపల్లి సదయ్య లు ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు ప్రాథమిక వ్యవసాయ సహకార జిల్లా అధికారి శ్రీమాల తెలియజేశారు అనంతరం చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాట్లాడుతూ,, నాకి అవకాశం కల్పించిన ఎమ్మెల్యే విజయరమణారావుకు అదేవిధంగా మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి కి అదేవిధంగా నాకు సహకరించిన నాతోటి డైరెక్టర్లకు ప్రత్యేక ధన్యవాదాలు వారి ఆలోచన విధానంతో ముందుకెళ్తానని రైతుల కళ్ళల్లో ఆనందం నింపడం కోసమే పని చేస్తామని ఆరు కాలం కష్టపడి పండించిన పంటను ఎలాంటి తరుగు లేకుండా కొనుగోలు చేసే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామని ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని ప్రతి గ్రామంలో కోపరేటివ్ సంఘం ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని అన్నారు ఈ నేపథ్యంలో అధ్యక్షుడు తాళ్లపల్లి సదయ్య మాట్లాడుతూ,, నాకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే విజయ రమణారావుకు నాపై నమ్మకంతో నాకు ఈ బాధ్యత అప్పగించిన మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు రైతులు పండించిన దాన్యం సకాలంలో కొనుగోలు చేసే విధంగా అదే విధంగా ఎలాంటి అవకతవకలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ నేపథ్యంలో మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ. గత కొద్దిరోజులుగా ఉత్కంఠ భరితంగా సాగిన చైర్మన్ పై అవిశ్వాసంలోకి సోదరుడు సుమన్ రెడ్డికి చైర్మన్ రావడం చాలా ఆనందంగా ఉందని దీనికి సహకరించిన మిగతా డైరెక్టర్లకు పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాలతో సహకార సంఘం అభివృద్ధికి తమ వంతు తప్పకుండా సహకారాలు అందిస్తామని రాబోయే కాలంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు అన్వేషిస్తూ విద్యానగర్ నాయకత్వంలో రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వారు పండించిన పంట సేకరించడంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదేవిధంగా రైతుల కళ్ళల్లో ఆనందం నింపడమే మా ప్రభుత్వ ద్వేయమని అన్నారు ఈ కార్యక్రమంలో మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, కట్కూరి కవిత, బొంగాని శ్రీనివాస్, కాంతాల సమ్మిరెడ్డి, కొట్టే దేవేందర్, చింతం కుమారస్వామి, కొట వియజ, గుగులోతు పర్ష, తాళ్లపల్లి సదయ్య మరియు పాల్గొన్నారు ఉన్నారు.

# విద్యార్థుల ఉజ్వల్ భవిష్యత్ పై పల్లా దృష్టి

**-ప్రభుత్వ పాఠశాలల్లో ఎగ్జామ్స్ కిట్ల అందజేత**

**-టెన్త్ స్టూడెంట్స్ 10/10 జీపీఏ సాధించాలి**

**- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆకాంక్ష**

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ :

విద్యా,వైద్యం ప్రధాన ధ్యేయంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముందుకు వెళుతున్నారు.ఓ వైపు నీలిమా హాస్పిటల్ ద్వారా పేద వారికి ఉచితంగా వైద్య సేవలందిస్తూనే మరో వైపు అనురాగ్ యూనివర్సిటీ ద్వారా విద్యనంది స్తున్నారు.ఇందులో భాగంగానే జనగామ నియోజవర్గ పరిధి సర్కారు స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ను ఇచ్చేందుకు దృష్టి సారించారు.వారిని ప్రోత్సహించడంలో భాగంగా తన వంతుగా విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లను అందిస్తు అండగా నిలుస్తున్నారు.ముఖ్యంగా పదో తరగతి విద్యార్థి జీవితంలో కీలకమని,త్వరలో జరగబోయే పరీక్షలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు 10/10 జీపీఏ సాధించి పాఠశాలలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు.

**విద్యార్థులు కష్టపడి కాదు..ఇష్టపడి చదవాలి:ఎమ్మెల్యే పల్లా**

జీవితంలో ఉన్నత స్థానాల్లో ఉండాలంటే విద్య వల్లనే సాధ్యం,విద్యార్థులు కష్టపడి కాదు,ఇష్టపడి చదవాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉండాలని,తన వంతుగా పరీక్షలకు ఉపయోగపడే విధంగా మంగళవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నియోజక వర్గంలోని జనగామ,బచ్చన్న పేట, తరిగొప్పుల, నర్మెట్టమండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణి కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని



అందచేశారు.అనంతరం విద్యార్థులని ఉద్దేశించి మాట్లాడారు.బంగారు భవితకు పునాది అయినటువంటి పదవ తరగతి పరీక్షలు బాగా రాయాలని రాబోయే రోజుల్లో మీరు కూడా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎమ్మెల్యే పల్లా కోరారు.

# పైసా చెల్లించకుండా కోటి రూపాయల బీమా

ప్రజా గొంతుక న్యూస్/ ఫిబ్రవరి 27 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం)

సిరుల తల్లి సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులకు పైసా చెల్లించకుండా కోటి రూపాయల భీమ సౌకర్యాన్ని సింగరేణి కార్మికులకు అందించే విధంగా యూనియన్ బ్యాంకుతో ఒప్పందం చేసుకున్న సింగరేణి. సెక్రటేరియట్ లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సమక్షంలో శాలరీ ఎకౌంటు ఉన్నసింగరేణి కార్మికులందరికీ కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యం పై ఒప్పందం జరిగింది. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని దేశంలో మరెక్కడా లేని విధంగా ఈ పథకాన్ని సింగరేణిలో మొట్టమొదటిసారిగా అమలు జరుపుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఈ ప్రమాద బీమా లోని సౌకర్యాలు, అగ్ని ప్రమాదంలో గాయపడితే ప్లాస్టిక్ సర్జరీ లాంటి చికిత్స అవసరంమైన పక్షంలో రూ.2 లక్షల వరకు ఆర్థిక సాయం, ప్రమాదంలో ఉద్యోగి మరణిస్తే మృతదేహాన్ని తరలించేందుకు రూ.20వేల ఆర్థిక సాయం, ప్రమాదంలో ఉద్యోగి చనిపోయే సమయానికి గ్రాడ్యుయేషన్ చదివే పిల్లలు ఉంటే రూ.6 లక్షల ఆర్థిక సాయం, ఎయిర్ అంబులెన్స్ అవసరమైన పక్షంలో రూ.6 లక్షల వరకు ఆర్థిక సాయం, ప్రమాదం జరిగిన ప్రదేశానికి ఇద్దరు కుటుంబ సభ్యులు వెళ్లడానికి వీలుగా రవాణా ఖర్చుకింద రూ.20 వేల ఆర్థిక సాయం, అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరి చికిత్స తీసుకుంటే ఏడాదిలో రూ.15 వేల వరకు ఇన్ పేషెంట్ కవరేజ్ సదుపాయం,యూనియన్ బ్యాంకు ఏటీఎంను అపరిమితంగా వినియోగించుకునే అవకాశం. దీనిపై ఎలాంటి రుసుం వసూలు చేయరు. లాకర్ సదుపాయాన్ని ఉపయోగించుకుంటే మొదటి ఏడాది చార్జిలో 50శాతం రాయితీ. రూ.25 లక్షల పైన గృహ రుణంపై ప్రాసెసింగ్ ఫీజు మినహాయింపు.

కుటుంబ సభ్యులు ముగ్గురు (జీవిత భాగస్వామి, ఇద్దరు పిల్లలు) జీరో బ్యాలెన్స్ ఖాతాలు



తెరిచేందుకు అవకాశం ఉంది. కోటి రూపాయల ఇన్సూరెన్స్ పథకం ఒక చారిత్రాత్మక సంఘటన అని పేర్కొన్నారు .ఒప్పంద పత్రాలపైసింగరేణి సంస్థ తరఫున సంస్థ చైర్మన్ ఎన్.బలరాం, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి చీఫ్ జనరల్ మేనేజర్ కె భాస్కరరావు సంతకాలు చేశారు.

# పాపన్నపేటలోఘనంగా రేణుకఎల్లమ్మ ఉత్సవాలు





హాజరైన మల్కాజ్గిరి మాజీఎమ్మెల్యే మైనాంపల్లి హనుమంతరావు

**పాపన్నపేట, ప్రజా గొంతుక న్యూస్**

పాపన్నపేటలో రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవం సందర్భంగ ఆలయాన్ని వివిధ రకాల బంతి పువ్వులతో, విద్యుదీపాలతో సుందరంగా అలంకరించారు. మంగళవారం నాడు గౌడ సంఘము ఆధ్వర్యంలో ఉదయం నుంచి కార్యక్రమం నిర్వహించారు. ఉదయం పెద్ద గౌడ కులస్థులు శుద్ధిగా తయారు చేసిన కల్లు కుండ, దున్న గౌడ కులస్థులు బొట్టు, వస్త్రా అలంకరణ, ఆభరణాల సామాగ్రి ఆనవాయితీ ప్రకారం డప్పుచప్పులతో అందరూ కలిసి మంగళ హారతులతో అమ్మవారి ఆలయానికి వెళ్లారు. ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించినారు. మధ్యాహ్నం పిండి వంటల నైవేద్యం అమ్మవారికి సమర్పించారు.. ఆలయ ప్రాంగణం ఎల్లమ్మ పాటలతో దద్దరిల్లింది.ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు విచ్చేసి ఎల్లమ్మను మరియు దుర్గమ్మమాను దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కులస్తులు నరేందర్ గౌడ్ సత్య గౌడ్ ప్రవీణ్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ రెడ్డి.గోవింద్ నాయక్ శ్రీకాంత్ అప్ప ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్ నిటలాక్షప్ప. ముశెట్టి కిష్టయ్య గౌడయవజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# విజయసంకల్ప యాత్ర ను జయప్రదం చేయండి

తొర్రూర్ ఫిబ్రవరి 27(ప్రజా గొంతుక )

కేంద్రం లో మూడోసారి మోడీ సర్కార్ నినాదం తో బీజేపీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విజయ సంకల్ప యాత్ర 'ను జయప్రదం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈరోజు తొర్రూరు లో స్థానిక పార్టీ కార్యాలయంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ సభాధ్యక్షతన విజయ సంకల్ప యాత్ర సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.విజయ సంకల్ప యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈసమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన లేగా రాం మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ మరోసారి అఖండ విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తంచేశారు. మోడీ ముచ్చటగా మూడోసారి ప్రధాని కావడం ఖాయమని ఆయన తెలిపారు.మోడీ నాయకత్వంలో ధేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ప్రపంచ అగ్ర ధేశం గా రూపుదిద్దుకున్నదని తెలిపారు.అవినీతి రహిత సుపరిపాలన అందిస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వమే ఈధేశానికి శ్రీరామ రక్ష అని ప్రజలు భావిస్తున్నారు అని,అన్ని వర్గాల ప్రజలు మోడీకి మద్దతు తెలిపి ఆశీర్వదించ బోతున్నారు అని,తెలంగాణ లో కూడా బీజేపీ పట్ల సానుభూతి వ్యక్తం చేస్తున్నారు అని ఖచ్చితంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో పదికి పైగా సీట్లు గెలువబోతుంది అని తెలిపారు.బీజేపి విజయాన్ని కాంక్షిస్తూ చేపట్టిన విజయ సంకల్ప యాత్ర మార్చి 1న పాలకుర్తి నియోజకవర్గంలో ప్రవేశిస్తుంది అని,మార్చి 1న తొర్రూరు పట్టణంలో సాయంత్రం 5గంటలకు భారీ బహిరంగసభ ఏర్పాటు చేయడం జరిగిందని,బీజేపీ శ్రేణులు,అభిమానులు,ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం



చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈసమావేశంలో బీజేపీ ఎస్సీ మోర్చా మహాబాద్ పార్లమెంటు ఇంచార్జీ అలిసేరి రవిబాబు, ఎంపీటీసీ సాయిని ఝాన్సీ, జిల్లా,మండల నాయకులు మంగళపల్లి యాకయ్య,పైండ్ల రాజేష్,గడల శేఖర్,గట్ల భరత్,కాగు నవీన్,శివసాయి, నడిగడ్డ సందీప్,నూకల నవీన్,సిహెచ్.శ్రీనివాస్,నాగేష్ నాయక్,శ్రీనివాస్ చారి,కొమ్ము కుమార స్వామి, రవితేజ,రవి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు










-ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

అలేర్ ఫిబ్రవరి,27 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి: రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రాష్ట్ర,ఆలేరు నియోజకవర్గ ప్రజల తరపున రాష్ట్ర ప్రభుత్వనికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో 500కే గ్యాస్,200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఆరు గ్యారెంటీల్లో మరో రెండు గ్యారెంటీలను అమలు చేసినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. జీవో రిలీస్ చేసినందుకు గ్యారెంటీల అమలుకు దశ దిశ నిర్దేశం చేసిన కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులకు ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి మృతి

మనోహరాబాద్ 27ఫిబ్రవరి(ప్రజా గొంతుక)




ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం దండుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోనాయిపల్లి గ్రామానికి చెందిన దుర్గం వెంకటేష్ గౌడ్ భార్యతో కలసి కొంతకాలం క్రితం దండుపల్లి గ్రామానికి వచ్చి స్థానికంగా ఉన్న ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు.ఈ క్రమంలో తాగుడుకు అలవాటుపడి,జీవనంలో ఆర్థిక ఇబ్బందులకు గురైయ్యారు.అతను భార్య లేని సమయం చూసుకొని పురుగుల మందు తాగి చనిపోయాడు.ఆర్థిక ఇబ్బందులతో సోమవారం రాత్రి పురుగుల మంది తాగి చనిపోయాడని భార్య దుర్గం పద్మ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కర్ణాకర్ రెడ్డి తెలిపారు.

## రేకుల షెడ్లతో వున్న ప్రవేట్ పాఠశాల లను సీజ్ చేయలి:

## ఎస్ ఎఫ్ ఐ, ములుగు జిల్లా కార్యదర్శి టి ఎల్, రవి.




ప్రజాగొంతుక న్యూస్/ ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు : ములుగు మండలం లోని కొన్ని ప్రవేట్ పాఠశాలలో సరైన వసతులు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గుగులోత్ రమేష్ అధ్యక్షతన సమావేశం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయం లో సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి, ఎల్ రవి హాజరు అయి మాట్లాడుతూ, ములుగు మండలం లోని పాఠశాలలో ఇరుకు, ఇరుకు గదులు ఉండటం వలన విద్యార్థుల గ్రౌండ్ కంకర కింద విద్యార్థులు పడుతున్నారు. గాయాలు అయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు గ్రౌండ్ సరిపోక ,ఆటలు ఎక్కడ ఆడుకోవాలని వారు డిమాండ్ చేశారు. పాఠశాల మరగుదొడ్లు సరిపోను లేవని అన్నారు , తరగతి గదిలో ఫ్యాన్ లు కూడా సరి పోను లేవని అన్నారు. అదేవిధంగా మండలంలోని ఏ ప్రైవేట్ పాఠశాల రేకుల షేడ్ తో ఉన్న పాఠశాల ఎప్పుడూ ఏ సమయంలో విద్యార్థుల మీద పడే అవకాశలు వున్నాయని అన్నారు.వెంటనే రేకుల షెడ్డు తో ఉన్న ప్రవేట్ పాఠశాల లను విచారణ జరిపి సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని ఎడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

## ఎస్ జి టి యు ఇటిక్యాల మండల శాఖ

## నూతన కార్యవర్గం ఏర్పాటు



ప్రజా గొంతుక గద్వాల టౌన్..............

జోగులాంబ గద్వాల జిల్లాలోని ఇటికాల మండల ఎస్ జి టి యు నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్ జి టి యు జిల్లా అధ్యక్షులు వెంకటయ్య గద్వాల పట్టణంలో తెలిపారు. మంగళవారం సాయంకాలం ఎస్ జి టి యు ఇటికాల మండల నూతన కార్యవర్గ ఏర్పాటు కొరకు మంగళవారం సాయంకాలం ఎర్రవల్లిలో స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఎస్ జి టి యు ఇటిక్యాల మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఇటిక్యాల మండల ఎస్ జి టి, ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం లు పాల్గొని ఉపాధ్యాయుల సమస్యలు, ప్రాథమిక పాఠశాలలో విద్యా పటిష్టం కొరకు, వివిధ సమస్యల పరిష్కారాలపై చర్చించడం జరిగిందని చెప్పారు. అనంతరం ఇటిక్యాల మండలం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలియజేశారు. ఎస్ జి టి యు ఇటిక్యాల మండల గౌరవ అధ్యక్షునిగా రత్నయ్య, ఎస్ జి టి యు ఇటికాల మండల అధ్యక్షులుగా శ్రీరాముడు, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర రెడ్డి, కోశాధికారిగా రాఘవేంద్ర, ఉపాధ్యక్షులుగా రాముడు, మహిళా ఉపాధ్యక్షురాలుగా జయమ్మ, మండలం సెక్రెటరీగా చిన్న స్వాములు, ఆంజనేయులు, జిల్లా కార్యదర్శిగా వినోద్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులుగా హుస్సేన్ ల ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తనతోపాటు జోగులాంబ గద్వాల జిల్లా ఎస్ జి టి యు ప్రధాన కార్యదర్శి సోమ సుందర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంతయ్య, రాష్ట్ర కార్యదర్శి రవీందర్ రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, గోపాల్ లతోపాటు ఇటిక్యాల మండలం ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని సర్వసభ్య సమావేశంను విజయవంతం చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

## వెలమ సంఘం అధ్యక్షుడిగా

## వీరమనేని హనుమంతరావు

పాలకుర్తి ఫిబ్రవరి 27(ప్రజా గొంతుక )



పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో వెలమ సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలలో అధ్యక్షుడిగా వీరమనేని హనుమంతరావు మాజీ 6వ వార్డ్ సభ్యులు పాలకుర్తి,గౌరవ అధ్యక్షుడిగా వీరమనేని సోమేశ్వర రావు,ఉపాధ్యక్షుడిగా వీరమనేని గోపాల్ రావు,ప్రధాన కార్యదర్శి, వీరమనేని వెంకటేశ్వర్ రావు(వైన్స్) కోశాధికారి గా బచ్చు సోమేశ్వర రావు,సలహా కమిటీ వీరమనేని శ్రవణ్ రావు ,వీరమనేని తిమ్మరావు,వెంకటేశ్వర రావు (ప్రగతి ),బచ్చు వెంకటేశ్వర్ రావు,బొంపెల్లి నర్సింహ రావు,బచ్చు ప్రకాష్ రావు,పుస్కురి సోమేశ్వర రావు,ఆవిరినేని పోతన రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## 20వేల టీచర్ పోస్టులతో "మెగా డీయస్సీ" నోటిఫికేషన్ ఇవ్వాలి

**రెండు నెలలు ఆలస్యం అయిన ఫర్వాలేదు మాకు 20వేల టీచర్ పోస్టులతో "మెగా డీయస్సీ" నోటిఫికేషన్ కావాలి**

**ప్రభుత్వం వెంటనే టెట్ నోటిఫికేషన్ కూడా జారీ చేయాలి**

**స్కూల్ అసిస్టెంట్ డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోటాని 80% కి పెంచి బీ.ఎడ్ అభ్యర్థులకు ప్రభుత్వం న్యాయం చేయాలి**

**ఘంటసాల పెంటయ్య బీ.ఎడ్,డి.ఎడ్ సంఘం జిల్లా నాయకులు**



**కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్ :**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు.

గత ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్ వేయలేక నిరుద్యోగులను మోసం చేసిందని తెలిపారు. ఎలాంటి నోటిఫికేషన్ లేక 8 సంవత్సరాలు ఓపిక పట్టాం. ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుద్యోగులను అర్థం చేసుకొని 20వేల పోస్టులతో మెగా డీయస్సీ వేయాలని అన్నారు.రాష్ట్రంలో ఉన్న బీ.ఎడ్,డి.ఎడ్ అభ్యర్తులారా ఒక్కసారి గమనించండి. ఏ జిల్లాలో కూడా పోస్టులు లేవు ఆలస్యం అయిన ఫర్వాలేదు కానీ మాత్రం మనకు మెగా డీయస్సీ కావాలి. చాలీచాలని పోస్టులతో వేసే డీయస్సీ మనకు వద్దు. మళ్ళీ భవిష్యత్తులో డీయస్సీ ఉండదు ఇదే చివరి డీయస్సీ నోటిఫికేషనై ఉండొచ్చు అందుకే అందరూ మెగా డీయస్సీ కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పేర్కొన్నారు.

కేవలం కొంతమంది కావాలని వారి స్వప్రయోజనాల కోసం మాత్రమే ప్రస్తుత డీయస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. కానీ మెగా డీయస్సీ నోటిఫికేషన్ ఇవ్వమని మాత్రం డిమాండ్ చేయడం లేదు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వేస్తున్న 11వేల డీయస్సీ నోటిఫికేషన్ లో స్పెషల్ టీచర్ పోస్టులు తీసేస్తే 9,200 పోస్టులు టీచర్ పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టులను అన్ని జిల్లాలకు విభజిస్తే ఒక్కో జిల్లాలో ఒక్కో కేటగిరీలో పోస్టులు ఉండవని తెలిపారు.ఒకవేళ పోస్టులు ఉన్న కేవలం అవి సింగిల్ డిజిట్ కు మాత్రమే పరిమితం అవుతున్నాయని సూచించారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెంటనే స్పందించి రెండు నెలలు ఆలస్యం అయిన ఫర్వాలేదు కానీ మాకు మాత్రం 20వేల పోస్టులతో మెగా డీయస్సీ నోటిఫికేషన్ కావాలి అన్నారు.ఇందుకేనా మేము పోరాటం చేసింది. చాలి చాలని ఈ పోస్టుల కోసమేనా ఐక్యతతో కూడి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిందని హెద్దెవా చేశారు.అదేవిధంగా ప్రభుత్వం మూతపడిన పాఠశాలల అన్ని ఓపెన్ చేస్తామని ప్రకటించి ఇప్పుడు 11వేల పోస్టులతో డీయస్సీ నోటిఫికేషన్ వేయడం సమంజసం కాదని హెచ్చరించారు.31 మార్చి తర్వాత కేవలం విద్యాశాఖలో చాలా మొత్తంలో ఉపాధ్యాయ ఖాళీలు అయ్యే అవకాశం ఉంది.అందులో ఎక్కువ మొత్తంలో ఖాళీలు స్కూల్ అసిస్టెంట్ పోస్టులే ఉండే అవకాశం ఉంది.కావున కొంచెం ఆలస్యం ఐనా పర్వాలేదు.కాబట్టి ప్రభుత్వం వెంటనే 20వేల టీచర్ పోస్టులతో మెగా డీయస్సీ నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బిఎడ్,డిఎడ్ అభ్యర్థులు కోరడం జరిగిందని అన్నారు.

## ఘనంగా ముగిసిన శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు





ప్రజా గొంతుక గద్వాల టౌన్...................

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల కేంద్రంలోని సోమనాద్రి కోటలో వెలిసిన శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా మంగళవారం నాటితో ముగిసాయి. ఈనెల 21 ప్రారంభమైన ఈ బ్రహ్మోత్సవాలు ఈనెల 27 వరకు నిర్వహించారు. ఈనెల 21న బుధవారం మూలవిరాట్ కు నిత్య విశేష ఫల పంచామృత అభిషేకం, పుష్పాలంకరణ, పుణ్యాహావచనము, అంకురార్పణము, దేవత ఆహ్వానం, దీక్ష వస్త్రం, కలష, గోపూజ, ధ్వజారోహణం, ధాన్య పూజ, శేష వాహనంపై ఆలయ ప్రాంగణం నందు ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు శాశ్వత సభ్యులు మాజీ మంత్రి డీకే సమరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈనెల 22న గురువారం పంచామృతాభిషేకం ,శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి వారి కళ్యాణోత్సవం సాయంత్రం జరిపారు.అనంతరం మయూర వాహనంపై ఊరేగింపు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, బండ్ల జ్యోతిలు హాజరై కళ్యాణ మహోత్సవ సందర్భంగాస్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈనెల23న శుక్రవారం విశేష ఫల పంచామృతాభిషేకం ,అనుగ్రహ సందేశం, సాయంత్రం గరుడ వాహనంపై లింగం బావి నందు తెప్పోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈనెల 24న పౌర్ణమి శనివారం నాడు పంచామృతాభిషేకం, వ్రతంగా హోమం, అభిషేకం, తులాభారం, పులిహోర కోట, శ్రీ శేష దాసులు, రాఘవేంద్ర స్వామి భజన మండలి వారిచే హరినామ సంకీర్తనలు. రాత్రి పది గంటల నుంచి అర్ధరాత్రి వరకు ఘనంగా శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి వారి మహా రథోత్సవం కన్నుల పండువగా సాగింది. వేలాది మంది భక్తులు గోవింద నామ స్మరణతో ఈ మహా రథోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో కనులారా తిలకించారు. ఈ పూజాది కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య లు పాల్గొన్నారు. ఈనెల 25 ఆదివారం, 26న సోమవారం, 27న మంగళవారం నాడు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అమృత స్నానం, చక్ర స్నానం, సత్యనారాయణ వ్రతం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి వారిని వివిధ వాహన సేవలు నిర్వహించడంతోపాటు, సత్యనారాయణ స్వామి వ్రతాలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. మొదటి రోజు నుంచి ఈ పూజాది కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటూ ఈ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో కనులారా తిలకిస్తున్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. . అనంతరం జరుగుతున్న పూజాది కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో తిలకించారు. గద్వాల పట్టణ ప్రజలతోపాటు పరిసర గ్రామాల ప్రజలు, కర్నూలు, రైచూరు ప్రాంతాల నుంచి సైతం భక్తులు ఈ బ్రహ్మోత్సవాలను తిలకించడానికి వచ్చారు. ఈనెల 21న ప్రారంభమైన ఈ బ్రహ్మోత్సవాలు ఈనెల 27 మంగళవారం నాటితో ఘనంగా ముగిశాయి. వారం రోజులపాటు అంగరంగ వైభవంగా ఈ బ్రహ్మోత్సవాలను మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం నిర్వాహకులు ఘనంగా నిర్వహించడం జరిగింది.

## దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై సుధాకర్ రెడ్డి

రాజపేట, ఫిబ్రవరి 27 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి:



ఈ మధ్యకాలంలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని రాజపేట మండల ఎస్సై సుధాకర్ రెడ్డి కోరారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. బైకుల దొంగతనాలు, పశువుల దొంగతనాలు, ట్రాన్స్ఫార్మర్ దొంగతనాలు జరుగుతున్నాయని, వేరే ఉరు వెళ్లాల్సి వస్తే తప్పకుండా ఇంటి పక్క వారికి మరియు పోలీసు శాఖ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. పోలీసులు గస్తీ తిరుగుతారాని, షాపులు ఉన్నవాళ్లు ఎట్టి పరిస్థితిలో షాపులో క్యాష్ కౌంటర్లు డబ్బు, విలువైన వస్తువులు ఉంచకూడదన్నారు. షాపు యజమానులు షాపు బయట లోపల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఇంటి వద్ద లేదా మహిళలు పొలాల వద్ద ఉన్నప్పుడు అపరిచిత వ్యక్తులు అడ్రస్ అడగడానికి లేదా మరేదైనా పని ఉంద0టూ ఒంటరి మహిళల దగ్గరకు వచ్చి మెడలో గొలుసులు లాక్కొని వెళ్లే ప్రయత్నం చేస్తారని, దానిపైన కూడా ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని, మరియు పరిచయం లేని వ్యక్తులు టీవీ రిపేర్ అని ఇంటర్నెట్ కనెక్షన్ అని ఇల్లు అద్దెకు కావాలని వస్తారని వారి విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. పిల్లల్ని ఎత్తుకుపోతున్నారని అక్కడక్కడ వార్తలు వస్తున్నాయని, రాత్రివేళ ఎవరైనా తెలిసినా వాళ్లు పిలిచినట్టు పిలిచిన తొందరపడి డోర్ తెరువొద్దని రాత్రి వేళల్లో గ్రామ యూత్ మరియు కమ్యూనిటీ వాళ్ళు కలిసి గ్రామాల్లో తిరిగి పోలీస్ శాఖ వారికి సహకరించండి దొంగతనం అయిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని కోరారు.

## మహిళలకు టైలరింగ్ లో ఉచిత శిక్షణ ....

ఉచిత భోజనం,వసతి ఏర్పాటు.....

మనోహరాబాద్ 27ఫిబ్రవరి(ప్రజా గొంతుక)

మెదక్,సంగారెడ్డి జిల్లాలలోని గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు స్వయం ఉపాధి కల్పనలో భాగంగా టైలరింగ్ లో ఉచిత శిక్షణ కల్పిస్తున్నట్టు స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి కల్పన డైరెక్టర్ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.మార్చ్ 4 నుండి నెల రోజులు శిక్షణతో పాటు వసతి, భోజనం ఉచితమని,శిక్షణ తరువాత టూల్ కిట్ కూడా ఇస్తామన్నారు.రేషన్ కార్డ్,ఆధార్ కార్డ్,పదవ తరగతి మెమో,బ్యాంక్ అకౌంట్ వివరాల జిరాక్స్ కాపీలు,నాలుగు పాస్ పోర్ట్ సైజు పొటోలు తీసుకొని మార్చ్ 2 లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు 9490103390, 9490129839 నంబర్లను సంప్రదించాలన్నారు.

## చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ కు బయలుదేరిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజాగొంతుక,చౌడాపూర్:

పరిగి నియోజకవర్గం,చౌడాపూర్ మండల కేంద్రం నుంచి చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ భారీ భహిరంగ సభ కు బయలుదేరిన చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు.

# ప్రభుత్వ పాఠశాలలో పరీక్ష ప్యాడ్లు పంపిణీ




విద్యార్థులకు ఎప్పుడు అండగా ఉంటాం జనగామ ఎమ్మెల్యే పల్లా

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలం లోని నారాయణపురం, కొన్నే,పడమటి కేశవపూర్, మరియు మండలంలోని వివిధ గ్రామాల లో12 ఉన్నత పాటశాల లోని 351మంది పదవ తరగతి విద్యార్థులకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,స్వంత ఖర్చులతో ఎగ్జామినేషన్ కిట్స్ అందించారు .విద్యార్థుల అందరికీ బోజన వసతి ఏర్పాట్లు చేయించారు, ఈ కార్యక్రమం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు, కొంతమంది ఈ కార్యక్రమానికి అడ్డంకులు సృష్టించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రతినిధులను ప్రతి పాఠశాలకు పంపి ప్రతి విద్యార్థికి పరీక్ష కిట్లు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి కృష్ణం రాజు, వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఇర్రి రమణా రెడ్డి,చల్లా శ్రీనివాస్ రెడ్డి,బొడిగం చంద్రారెడ్డి, సామాజికవేత్త శివకుమార్ గౌడ్, ఈదులకంటి ప్రతాప్ రెడ్డి, కొప్పురపు సిద్ధారెడ్డి, సిద్ధి రాంరెడ్డి, వడ్డేపల్లి మల్లా రెడ్డి, తిర్మల్ రెడ్డి, నరేందర్, ఉపెందర్ రెడ్డి, ప్రతి గ్రామం లోని ప్రజా ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

